విలేఖరులు కావలెను
నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ,
(ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 257 విశాఖపట్నం, 31 జూలై 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## న్యాయవ్యవస్థ లోటుపాట్లపై సునిశితంగా విమర్శించిన ప్రధాన న్యాయమూర్తి



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని వేదికగా అఖిల భారత జిల్లా స్థాయి న్యాయ సేవ అథారిటీల సదస్సు శనివారం ఆరంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు పాల్గొన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి జిల్లాస్థాయి న్యాయసేవ అథారిటీల ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవ అథారిటీలతో జాతీయస్థాయి సదస్సు ఏర్పాటు కావడం ఇదే తొలిసారి.

**సీజేఐ కీలక వ్యాఖ్యలు..** ఈ సదస్సును ఉద్దేశించి సీజేఐ ప్రసంగించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ ప్రజలకు న్యాయం అందట్లేదని చెప్పారు. జస్టిస్ డెలివరీ మెకానిజం మెజారిటీ ప్రజలకు చేరట్లేదని అన్నారు. ప్రతి ఇంటికీ న్యాయాన్ని అందించగలిగే మెకానిజం లేదని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థను తీసుకుని రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల ఇళ్ల వద్దకు న్యాయాన్ని అందించగలిగిన పరిస్థితే ఏర్పడితే- ఆ ఘనత న్యాయమూర్తులకు దక్కుతుందని చెప్పారు.

**ఆ మెకానిజం..** ఇంటింటికీ న్యాయాన్ని అందించగల మెకానిజాన్ని తీసుకుని రాగలిగిన పరిస్థితి వస్తే.. న్యాయవాదులకు కృతజ్ఞతలు చెప్పాల్సి ఉంటుందని సీజేఐ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. అలాగే స్ఫూర్తి ప్రదాతలైన న్యాయవాదులు, ప్రభుత్వాలకూ ఈ ఘనత దక్కుతుందని పేర్కొన్నారు. దీన్ని నెరవేర్చాల్సిన బాధ్యత జిల్లాస్థాయి న్యాయాధికారులపై ఉందని గుర్తు చేశారు. మెజారిటీ ప్రజలను కలుసుకోవడం, వారికి అవసరమైన న్యాయ సేవలను అందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

**ఇంటింటికీ న్యాయం..** తమ పరిధులను విస్తరించుకోవాలని వీలైనంత ఎక్కువమంది ప్రజలను కలుసుకోవడం ద్వారా ఇంటింటికీ న్యాయ సేవను అందించవచ్చని సీజేఐ ఎన్వీ రమణ అన్నారు. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థ మీద ప్రజల్లో ఏర్పడిన అభిప్రాయమే అత్యంత కీలకమైనదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ జ్యుడీషియరీపై సిస్టమ్‌పై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతుందనేది జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థ మీదే ఆధారపడి ఉందని చెప్పారు.

**బలం యువతే..** దేశానికి నిజమైన బలం.. యువతేనని, ప్రపంచ జనాభాలో అయిదోవంతు యువత భారత్‌లోనే ఉందని ఎన్వీ రమణ అన్నారు. ఇందులో మూడుశాతం మందికే వృత్తి నైపుణ్యం ఉందని చెప్పారు. యువతలో నైపుణ్యాన్ని మరింత పెంపొందించడంతో పాటు.. దీన్ని సమర్థవంతంగా దేశాభివృద్ధి కోసం బదలాయించుకోవాల్సి ఉందని అన్నారు. అప్పుడే ప్రపంచ దేశాలు- భారత్ మధ్య ఉన్న ఆ తేడా చెరిగిపోతుందని పేర్కొన్నారు.

**700 మంది న్యాయవాదులతో..** కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ 700 మంది న్యాయవాదులతో సేవలను అందిస్తోందని (మిగతా 2లో)

## ఉపముఖ్యమంత్రిచే సచివాలయ భవనం ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మౌలిక వసతుల కల్పన దిశగా ప్రభుత్వం ముందు చూపుతో పనిచేస్తుందని ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు . శనివారం కోటపాడు మండలం నాలుగవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వి.సంత పాలెం లో 40 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని (మిగతా 2లో)

## రానున్న 3 నెలలూ మలేరియా సిబ్బంది రేయింబవళ్లు అందుబాటులో వుండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మలేరియా సిబ్బంది నగర ప్రజలకు అందుబాటులో వుండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె విఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరేనా థియేటర్ లో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలసి సీజనల్ వ్యాధులపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వచ్చే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజారోగ్యపు అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలని, నగరంలో సీజనల్ వ్యాధులు అధికంగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాదులుపై అప్రమత్తంగా ఉండాలని, అవి ప్రబల కుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 20 లక్షల పైనే జనాభా కలిగిన మన నగరంలో ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా దాని ప్రభావం ప్రజలపై పడుతుందని, నగరంలో 572 అనేక మంది కార్యదర్శులు, వేలాదిగా వాలంటీర్లు వున్నారని, వారు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నగరంలో చెత్త పేరుకు పోకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం చెత్తను ఏ రోజుకారోజు డంపింగ్ యార్డుకు తరలించాలని, కాలువలో పూడికలు యుద్ధ ప్రాతిపదికన తొలగించి మురుగు ఎక్కడా నిల్వ లేకుండా చూడాలని, ప్రపంచంలోనే విశాఖ నగరానికి ఒక ప్రత్యేక గుర్తింపు వుందని, ఇంత సుందరమైన నగరాన్ని మనం మరింత ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మంచి ఆరోగ్యం కల్పించడమే ప్రధాన ధ్యేయమని, నగరంలో సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ కేసులు పెరగకుండా చూడాలని, మలేరియా సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలలో తనిఖీలు నిర్వహించి నీరు నిల్వ వుండే ప్రాంతాలను గుర్తించి ఇంటి యజమానులకు (మిగతా 2లో)

WANTED
ADVERTISEMENT
FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.
ACTIVITIES
* Advertisements * Real Estate
* Solar Connections * Event Managements * Matrimony
* Ayurvedic Medicines
* Special Traditional Sweets
* Cultural Events
Investment : Rs/- 2,00,000/-
Attractive Revenue Assured
Interested Persens only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

## అక్కయ్యపాలెం రైతుబజార్‌లో కమిషనర్ కంట పడిన ప్లాస్టిక్ కవర్లు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5, 45వ వార్డు పరిధిలో నరసింహ నగర్ రైతుబజార్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొంతమంది వ్యాపారస్థుల వద్ద ప్లాస్టిక్ సంచులు ఉండటం గుర్తించి ఆయన సచివాలయం శానిటరీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలతో పాటుగా చిరు వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వినియోగం పై కలిగే దుష్ప్రభావాలు వివరిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం చిట్టిబాబు కాలనీ మురికివాడల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుతో పాటుగా వార్డు కార్పొరేటర్ కంపా హనోక్ తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేపట్టారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ పై స్థానికులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరించే "క్లాప్" వాహనాల పనితీరుపైనా ఆరా తీయగా, "క్లాప్" వాహనాలు ప్రతి రోజు టైము ప్రకారం వస్తున్నాయని స్థానికులు తెలిపారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులకు బదులు పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని విజ్ఞప్తి చేశారు. మనతో పాటు భావితరాల వారికి మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యతా మనపై వుందని అందుకు కష్టమైనా హానికరమైన ప్లాస్టిక్ ను విడనాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మాట్లాడుతూ నగర ప్రజలు సహకరిస్తే (మిగతా 2లో)



శ్రీ ఎస్.వి.రావు గారు నేడు బెంగుళూరులో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన శుభ సందర్భంలో వారికి శుభాభినందనలు

## సుహాసిని ఆనంద్ బృందంచే నన్నయ్య సహస్రాబ్ది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో తన వంతు పాత్రగా ఆదికవి నన్నయ్య జన్మించి వెయ్యి సంవత్సరములు అయిన సందర్భంగా ప్రముఖ బీజేపీ నేతలు సుహాసిని, కొమరిగిరి ఆనంద్‌లు నన్నయ్య సహస్రాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం నగరంలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన ఉత్సవ రంగంలో పలువురు ప్రముఖులు హాజరై నన్నయ్య మహాభారతాన్ని ఆంధ్రీకరించిన తీరుతెన్నులను ప్రశంసించారు. రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహరావు మాట్లాడుతూ తెలుగు వారి ఖర్మకాలి ఆంగ్లం పట్ల మక్కువ కలిగిన వ్యక్తులు ప్రస్తుతం రాజ్యమేలుతున్నారని, వీరు మాతృభాషకే ఎసరు పెట్టే సాహసానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలతో సంబంధం లేకుండా ప్రజలంతా తెలుగు భాష పట్ల తమకున్న మక్కువను, అనురక్తిని, అభిమానాన్ని చాటుకునేందుకు భాషాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, అందరూ వాటిని ప్రోత్సహించాలని కోరారు. కొమరిగిరి ఆనంద్, వారి శ్రీమతి సుహాసిని నన్నయ్య సహస్రాబ్ది ఉత్సవాలను నిర్వహించడం తెలుగుజాతి యావత్తు గర్వించవలసిన విషయమని ఆయన ప్రశంసించారు. నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ కులపతి ముర్రు ముత్యాలనాయుడు స్వల్పకాలంలో నన్నయ్య యొక్క ప్రతిభా పాటవాలను, తెలుగుభాష పట్ల తనకున్న శ్రద్ధా శక్తులను విశదీకరించి సభను ఆకట్టుకున్నారు. మాజీ ఐఏఎస్ అధికారిణి వై.వి.అనూరాధ ప్రసంగిస్తూ ఈ సభలో పాల్గొనడం తీయని అనుభూతిని కల్గిస్తోందని, తెలుగుబిడ్డగా జన్మించినందుకు గర్వపడేలాంటి సభలో పాల్గొంటున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.

బీజేపీ సీనియర్ నాయకులు చెరువు రామకోటయ్య ప్రసంగిస్తూ తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేసే ప్రతీ ఒక్కరికి తనమద్దతు ఉంటుందని, తెలుగు వ్యాకరణ పండితులకు, తెలుగు భాషా రచయితలకు తాను ప్రత్యేకంగా (మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### న్యాయవ్యవస్థ లోటుపాట్లపై సునిశితంగా విమర్శించిన ప్రధాన న్యాయమూర్తి

పేర్కొన్నారు. టెలి-లా వ్యవస్థను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఎన్నో రకాలుగా వారంతా ప్రజలకు తమ న్యాయ సేవలను అందిస్తోన్నారని ప్రశంసించారు. న్యాయపరంగా ప్రజలను అక్షరాస్యులను చేయడంలో వారి సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

### అక్కయ్యపాలెం రైతుబజార్‌లో కమిషనర్ కంట పడిన ప్లాస్టిక్ కవర్లు

విశాఖ నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతామన్నారు. క్లీన్ & గ్రీన్ లో స్థానికుల సహకారం ఎంతైనా అవసరమని గుర్తు చేశారు. ప్రజలందరిలో ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు వాడాలనే మార్పు రావాలని ఆకాంక్షించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వలు లేకుండా చేస్తే పై రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోన్-5 కమిషనర్ ఆర్ జి వి కృష్ణ, జోన్-5 సహాయక వైద్యాధికారి డాక్టర్ ఏ రాజేష్, ఎసిపి అరుణవల్లి, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపముఖ్యమంత్రిచే సచివాలయ భవనం ప్రారంభం

ప్రారంభించారు, నాగ రాయుడు చెఱువు కల్వర్డ్ నిర్మాణనికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి అభివృద్ధి పథకాలు అందుతున్నది లేనిది ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల తక్షణమే సమకూర్చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృత నిత్యం తో ఉన్నారని ఉప ముఖ్యమంత్రి బూడి అన్నారు. గ్రామాల్లో కావలసిన రోడ్లు కొళాయిలు నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించి తక్షణమే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కే కోటపాడు జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, వైసీపీ శ్రేణులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### రానున్న 3 నెలలూ మలేరియా సిబ్బంది రేయింబవళ్ళు అందుబాటులో వుండాలి

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, పాడిన టైర్లు, ఖాళీ సీసాలు, పూల కుండీలు, మంచి నీటి తొట్టెలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలోని వృధా నీరు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ ప్రజలకు తెలియ పరచాలని, డెంగ్యూ దోమలు ఎక్కువగా మంచి నీటిలోనే పుడతాయని, అందుకు నీరు 3 రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రజలు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించేలా చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి సచివాలయానికి ఒక స్ప్రేయింగ్ మిషన్, ఫాగింగ్ మిషన్ అందిస్తామని, డెంగ్యూ వ్యాధి వచ్చిన ఇంటి పరిసరాలు 200 మీటర్ల వరకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలని, డెంగ్యూ కేసులు వస్తే ఆ ప్రాంత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ముఖ్యంగా జోనల్ స్థాయి అధికారుల నుండి మలేరియా సిబ్బంది వరకు ఈ 3 నెలలు తప్పనిసరిగా వుండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పెద్ద ఎత్తున చర్యలు చేపడటంతో పాటు ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఎంఓహెచ్ విజయ లక్ష్మి, డిఎంఓ వై మణి, అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వై శీనివాస రావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, ప్రధాన వైద్యాధికారి జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, బయలజిష్ట్ దొర, అందరు జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

### సుహాసిని ఆనంద్ బృందంచే నన్నయ్య సహస్రాబ్ది

ప్రోత్సాహం అందిస్తానని అన్నారు. విశ్రాంత ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, కోలవెన్ను మలయవాసిని, ప్రఖ్యాత జర్నలిస్ట్ మాశర్మ తమతమ ప్రసంగాలతో సభికులను ఆకట్టుకున్నారు. వాఖ్యాతగా ఆశాంతం తనదైన శైలిలో ప్రసంగించిన సుహాసిని ఆనంద్ ఉదయం సభ విజయవంతమైనందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

సాయంత్రం జరిగిన ముగింపు సభలో ముఖ్య అతిథిగా త్రిపుర గవర్నర్ కంభంపాటి హరిబాబు పాల్గొని తెలుగు భాష యొక్క తీయదనం గురించి ముచ్చటించారు. తెలగు భాష అనేక దేశాల రచయితల అభినందనలు పొందిందని, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అంటూ విదేశీయులు తెలుగు భాషకు ఇటలీ భాషతో పోల్చి గౌరవించారని, డేవిడ్ బ్రౌన్ వంటి విదేశీ రచయితలు తెలుగు పదాలకు ఆంగ్లంలో డిక్షనరీని సృష్టించారని, అటువంటి తెలుగు మాతృభాషగా కలిగిన ఆంధ్రులంతా నన్నయ్య భట్టారకుని మరువరాదని, వారు ఆంధ్రీకరించిన మహాభారతాన్ని చదివి నేటి తరాలకు విడమర్చి వివరించాలని కోరారు. రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ఆర్.కె.రోజా ప్రత్యేక అతిథిగా హాజరై ఒక మహోన్నత కార్యక్రమంలో పాల్గొని తాను విద్యార్థి దశలోని నన్నయ్య పాఠ్యాంశాలను గుర్తు చేసుకునే అదృష్టం కలిగినట్లు భావిస్తున్నానని అన్నారు. నన్నయ్య సహస్రాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు సుహాసిని, ఆనంద్‌లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## గంగవరం పోర్టు నిధులతో పాఠశాల నిర్మాణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గంగవరం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాల నిర్మించారు. శనివారం దిబ్బపాలెం ఆర్ హెచ్ కాలనీ (యాతపాలెం) లో గంగవరం పోర్ట్ సిఎస్ఆర్ నిధులతో రూ,, 26,35,000/- వ్యయం తో చేసిన అభివృద్ధి కార్యక్రమములు చేపట్టారు. ప్రాథమిక పాఠశాల మరియు కల్యాణమండపం నిర్మించారు. ఈ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, , తిప్పల దేవన్ రెడ్డి (గాజువాక, వైఎస్సార్ సీపీ ఇంచార్జ్), దల్లి గోవింద రెడ్డి, కార్పొరేటర్ 64వ వార్డు, జి.వి.ఎం.సి. ధర్మాల శ్రీను, పోర్ట్ అధికారులు నండూరి సాంబశివ రావు IPS, జితేంద్ర వ్యాస్, అచ్యుత రావు మరియు పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్టీఐ దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని తక్షణం ఇవ్వాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త, దరఖాస్తుదారు కాంద్రేగుల వెంకటరమణ కోరిన సమాచారాన్ని తక్షణం అందజేయాలని జిల్లా సహకార అధికారి పి.ఎల్.ఎస్.కుమారి కశింకోట ఆర్ఇసీఎస్‌ను ఆదేశించింది. సమాచార హక్కు చట్టం మొదటి అప్పీలు విచారణ శుక్రవారం ఆమె ఛాంబర్‌లో జరిగింది. విచారణకు ఆర్టీఐ దరఖాస్తుదారు కాంద్రేగుల వెంకటరమణ, ఆర్ఇసీఎస్ ప్రజా సమాచార అధికారి ఎం.పి.నాయుడు హాజరయ్యారు. ఆర్ఇసీఎస్‌కు సంబంధించిన కొంత సమాచారాన్ని కోరుతూ ఏప్రిల్ 30న వెంకటరమణ జిల్లా సహకార అధికారి కార్యాలయానికి దరఖాస్తు దాఖలు చేయగా సహకార అధికారి కార్యాలయ ప్రజా సమాచార అధికారి ఆర్టీఐ చట్టం సెక్షన్ 6 (3) ప్రకారం ఆ దరఖాస్తును ఆర్ఇసీఎస్‌కు బదిలీ చేస్తూ తక్షణం సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందజేయాలని ఆదేశాలు (ఆర్టీఐ నెం. 01/2022-ఎ (సిఒఒపి) తేది : 4-5-2022) జారీ చేసింది. ఈ ఆదేశాలను ఆర్ఇసీఎస్ బేఖాతరు చేయడంతో దరఖాస్తుదారు జూల్కె 6న మొదటి అప్పీలు చేశారు. విచారణ సందర్భంగా కొంత సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందజేసిన ఆర్ఇసీఎస్‌ను ఇంకా ఇవ్వాల్సిన ... ఆర్ఇసీఎస్ స్థిర, చరాస్తులు, 2020 ఏప్రిల్ 1 నుంచి 2021 ఆగస్టు 31 నాటి వరకు జరిగిన ఆర్థిక లావాదేవీలు వివరాలు, ఆర్ఇసీఎస్ ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్లు, రికార్డులు (లిమిటెడ్ డిస్పోజర్, డికెట్ డిస్పోజర్, రిజిస్టర్/పర్మినెంట్ డిస్పోజర్ మొదలగునవి ) తొలగింపు/ధ్వంసంనకు సంబంధించి నియమ నిబంధనల కాపీలు, విశాఖపట్నం కో ఆపరేటివ్ ఆఫీసర్ కార్యాలయం లేఖ (ఆర్టీఐ నెం. 04/2022%--%ఎ (సిఒఒపి) తేది : 4-3-2022)పై తీసుకున్న చర్యలు కాపీలను అయిదు రోజుల్లోగా అందజేయాలని జిల్లా సహకార అధికారి పి.ఎల్.ఎస్.కుమారి ఆదేశించారు. విచారణ సందర్భంగా జిల్లా సహకార అధికారి కార్యాలయం సూపరింటెండెంట్ ఎన్.సుజాత హాజరయ్యారు.

పంచాంగం

ఆదివారం 31-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : శు. తదియ తె. 04.18
నక్షత్రం : మఖ మ. 02.17 వ.
వర్జ్యం : రా. 10.52 ల 12.35 వ.



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి



**పార్వతీపురం,మన్యం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం (రీ సర్వే) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.పాలకొండ మండలంలో రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ శని వారం సాయంత్రం తనిఖీ చేశారు. భూములను పూర్తి స్థాయిలో సర్వే చేయడం జరుగుతుందని తద్వారా భూ యజమానులకు తప్పులు లేని భూ పత్రాలు లభిస్తాయని చెప్పారు. భూ యజమానులు, రైతులు పూర్తి సహాయ సహకారాలు అందించడం ద్వారా ప్రక్రియ మరింత వేగవంతం చేయవచ్చని అన్నారు. రీ సర్వే చేయుటకు ముందు గ్రామ ప్రజలకు దండోరా ద్వారా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. సర్వే చేసే పద్ధతులు, సర్వే షెడ్యూలు, సర్వే ప్రక్రియ, సర్వే వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసి, ప్రజల సహకారాన్ని కోరాలని ఆయన స్పష్టం చేశారు. ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడం వలన రికార్డులు అప్డేట్ చేయడం జరుగుతుందని, దీనివలన భవిష్యత్తులో ఎటువంటి సమస్య లేకుండా భూ లావాదేవీలు జరుపుకోగలరని లేదా క్రయవిక్రయాల సమయంలో సమస్యలు ఎదురు కావని ఆయన అన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు మరియు సురక్ష పథకం కింద ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే జరుగుతుందని ఆయన అన్నారు. డ్రోన్ల ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని తద్వారా ఖచ్చితమైన సర్వే వివరాలు నమోదు అవుతుందని ఆయన చెప్పారు

**భూముల వివరాలు అందించాలి :**

ప్రజలు రీ సర్వే జరిగే సమయంలో తమ భూములకు సంబంధించిన వివరాలు అందించాలని కలెక్టర్ కోరారు. తమ భూమి కి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, భవన అనుమతి పత్రాలు, వ్యక్తిగత లేదా జాయింట్ ఆస్తికి సంబంధించి భూ యాజమాన్య పత్రాలు, ఇంటి పన్ను చెల్లింపు రసీదులు, వీలునామా తదితర పత్రాలు చూపించాలని చెప్పారు. సర్వే ప్రక్రియలో ప్రజలు భాగస్వామ్యం వహించాలని తద్వారా తమ భూములకు సంబంధించిన హద్దులు తెలుసుకోవచ్చని అన్నారు. నవీకరించిన పత్రాలు తయారు చేసి రెవెన్యూ అధికారులు అందిస్తారని ఆయన పేర్కొన్నారు.

**వార్డు సచివాలయం తనిఖీ :**

పాలకొండ మునిసిపాలిటీ పరిధిలో వార్డు సచివాలయంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మునిసిపాలిటీ, సచివాలయం పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను , వాటి అనుమతులు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఫీవర్ కేసులు పరిశీలించాలని, డెంగ్యూ, మలేరియా కేసులు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రభల కుండా ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆయన ఆదేశించారు.

## రూ.126.24 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధాన కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 3వ జోన్, 24వ వార్డు పరిధిలోని నక్కవానిపాలెం, గాంధీనగర్, ఏ%డ%టి కాలనీ, టిపిటి కాలనీ, క్రాంతి నగర్, రేసపువానిపాలెం, రామ టాకీస్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.126.24 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, తారు రోడ్లు, కాలువల నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, వార్డు కార్పొరేటర్ సాడి పద్మావతితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నగరంలోని ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు కల్పించడం జరుగుతుందని, వార్డులో ఇప్పటికే చాలా పనులు చేపట్టామని ప్రస్తుతం పలు అభివృద్ధి పనులకు రూ.126.24 లక్షలు రూపాయలు కేటాయించి శంఖుస్థాపనలు చేశామని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలైన త్రాగు నీరు, విద్యుత్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలుకు అందించగలుగుతున్నారు. మన వార్డు కార్పొరేటర్ నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజల అవసరాలు తీర్చడంలో ముందు ఉంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఇతర జివిఎంసి సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## మహోజ్వలం... విద్యుత్ మహోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, జూలై 30 : భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో ప్రజలకు 24×7 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అనేక నూతన సంస్కరణలు చేపట్టాయని కే. విజయానంద్ , ఎనర్జీ చీఫ్ సెక్రటరీ , ఆంధ్రప్రదేశ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా "ఉజ్వల భారత్ - ఉజ్వల భవిష్యత్తు - పవర్ ఏ 2047" విద్యుత్ మహోత్సవ వేడుకల గ్రాండ్ ఫినాలే ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం విశాఖపట్నంలో జరుపుకుంటున్న సందర్భంగా పాల్గొన్నారు. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ ప్రసారం, పంపిణి రంగాలలో ఎప్పటికప్పుడు సామర్థ్యాన్ని పెంచుకుంటూ వినియోగదారులకు 24 గంటలు నిరంతర విద్యుత్ చౌక ధరలలో అందించడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 18,800 %పీఔ% సామర్థ్యానికి అదనంగా మరొక 1600 %పీఔ% ఉత్పత్తి సామర్థ్యాన్ని 2022-23 లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోలవరం , లోయర్ సీలేరు లలో అదనంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జగనన్న హౌసింగ్ కాలనీలకు 212 కోట్ల రూపాయలు ఖర్చుతో విద్యుత్ లైన్లు కల్పించడం జరిగిందని వెల్లడించారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన లో భాగంగా రాష్ట్రంలో 478 ఆవాసాలను విద్యుదీకరించి 1.87 లక్షల విద్యుత్ లేని గృహాలకు విద్యుత్ కల్పించడం ద్వారా నూరు శాతం గృహ విద్యుదీకరణ సాధించడం జరిగిందని వెల్లడించారు. డీడీజి పథకంలో భాగంగా 407 మారుమూల ప్రాంతాలకు, కొండ ప్రాంతాల గిరిజన ఆవాసాలకు సోలార్ పవర్ అందించడం జరిగిందని తెలిపారు.

**ఉజ్వల భారత్- ఉజ్వల భవిష్యత్ ద్వారా దేశంలో 18000 కుటుంబాలకు విద్యుత్ ?: ఎంపి జీవీఎల్ నరసింహరావు**

స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరములు అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలను స్మరించుకుంటూ ఉజ్వల భారత్- ఉజ్వల భవిష్యత్ కార్యక్రమం ద్వారా దేశంలో అన్ని గ్రామాలకు విద్యుత్ అందించడం జరిగిందని రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహరావు అన్నారు. 2014 నుండి 18000 గ్రామాలకు ఈ పథకం ద్వారా విద్యుత్ అందించడం జరిగిందని తెలిపారు.

**నాణ్యమైన విద్యుత్, సేవలు అందించడంలో ఏపిఈపిడిసిఎల్ ముందంజ ? మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

విశాఖపట్నం జిల్లాలో నాణ్యమైన విద్యుత్, సేవలు అందుతున్నాయని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఎన్నో అధునాతన వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నం ఎక్జిక్యూటివ్ క్యాపిటల్ అవుతున్నందున విద్యుత్ పంపిణీ లో మరింత సహకారం అందించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆ దర్శం ? పీయూష్ సింగ్, సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ పవర్**

విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని పీయూష్ సింగ్, సెక్రెటరీ, మినిస్ట్రీ ఆఫ్ పవర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ సామర్ధ్యంలో దేశంలోనే ఉత్తమంగా ఉందని అభినందనలు తెలిపారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**దేశంలోనే తొలిసారిగా కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను అందిపుచ్చుకున్న రాష్ట్రం ?**

**బీ.శ్రీధర్, చైర్మన్ మరియు ఎండి ఏపీ ట్రాన్స్ కో**

ఏ పీ ట్రాన్స్ కో దేశంలోనే తొలిసారిగా కృత్రిమమేధ , మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి ఇంధన డిమాండును ఒక రోజు ముందే అంచనా వేసే విధానాన్ని రూపొందించిందని బీ.శ్రీధర్, చైర్మన్ మరియు ఎండి ఏపీ ట్రాన్స్ కో తెలిపారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధన్యత ఇస్తోందని అన్నారు.

**ప్రపంచ ప్రమాణాలతో 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఏపీ ఈపీడీసీఎల్ పునరంకితం ?**

**ఏపీఈపీడీసీఎల్ సిఎండి కే.సంతోషరావు**

ప్రపంచ ప్రమాణాలతో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఏపీ ఈపీడీసీఎల్ పునరంకితం అవుతుందని ఏపీఈపీడీసీఎల్ సిఎండి కే.సంతోషరావు వెల్లడించారు. నిరంతరం శ్రమించే ఉద్యోగులు కారణంగా మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాల వల్ల ఏపీఈపీడీసీఎల్ వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు విద్యుత్ రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల విద్యుత్ సంస్థలకు సహాయ సహకారాలు అందించడం వలన ఏపీ ఈపీడీసీఎల్ ఎన్నో మైలురాళ్లను సాధించడంతోపాటు దేశంలోనే ఉత్తమమైన విద్యుత్ సంస్థలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. వివిధ పథకాల అమలు ద్వారా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసుకుంటూ నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా అందించడమే కాక సాంకేతిక నష్టాలను తగ్గించడం జరిగినదని తెలిపారు .అంతేకాక స్పాట్ బిల్లింగ్ మిషన్స్ ఏర్పాటు ద్వారా, మంచినీటి పథకాల సర్వీసులకు నూరు శాతం మీటర్లు బిగించడం వంటి చర్యలు తీసుకోవడం వలన దేశంలోనే అత్యుత్తమ నిర్వహణ సామర్థ్యాన్ని కలిగి ఉంటూ కేవలం 6.6 శాతానికి పంపిణీ నష్టాలను తగ్గించడం జరిగినది తెలిపారు. ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందు పుచ్చుకుంటూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంలో ముందుందని తెలిపారు.

అనంతరం ప్రధానమంత్రి కార్యాలయం నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి క్రాంతి కుమార్ అనే గిరిజన యువకుడితో ప్రధానమంత్రి మాట్లాడారు. ప్రధానమంత్రి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ తన గ్రామంలో కరెంట్ లేకపోవటం వలన చాలా కష్టాలు అనుభవించామని, ప్రస్తుతం పీఎం దీన్ దయాళ్ యోజన ద్వారా కరెంట్ వచ్చిందని సంతోషం వ్యక్తం చేశాడు . ఇప్పుడు తన ఊరులో అన్ని కుటుంబాలకు కరెంట్ వచ్చిందని తెలిపాడు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

విద్యుత్ ను పొదుపుగా ఎలా వినియోగించాలో తెలియచేస్తూ కళాజాతా కార్యక్రమం, బాలికలు చేసిన కూచిపూడి నాట్యం పలువురిని ఆకర్షించింది. ఒకే దేశం, ఒకే గ్రిడ్ పునరుత్పాదక ఇంధన వనరులు గ్రామీణ విద్యుదీకరణ వ్యవస్థ తదితర అంశాలపై లఘు చిత్రాలు ప్రదర్శన ఆకట్టుకొంది.

ఈ కార్యక్రమంలో ముందుగా కే. విజయానంద్ , ఎనర్జీ చీఫ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున, ఏ.చంద్రశేఖర్ రెడ్డి , సీఈఓ ఏపీయస్ఈసీఎమ్, విజయ లలిత , సీజీఎమ్ ఏపిఈపిడిసిఎల్, ఏపిఈపిడిసిఎల్ డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్లు, ఏఈలు, జెఈలు, స్థానిక విద్యుత్ వినియోగదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 31-7-2022


## అంతీంద్రియ శక్తులు

ఆత్మ శక్తి అంటే ఏమిటి? అది ఎలాంటి వారికి లభిస్తుంది? అది సులభంగా బయటకు రావడానికి తగిన మార్గం ఏమిటి అనే విషయాలను గురించి ఇక్కడ తెలుసుకుందాం.

ఆత్మ శక్తి వలన సాధించలేని కార్యాలు లేవు. ఆత్మ శక్తి వలన ఇతరుల మనోగతాన్ని చాలా సులభంగా తెలుసుకోవచ్చు. ఇతరులచేత తన ఇచ్చానుసారం కార్యాలను చేయించవచ్చు. దూరశ్రవణం (telepathy,), దూరదృష్టి మొదలైన శక్తులను చూడగలిగారు. ఆత్మ శక్తి వలన మనం లాభం పొందటమే కాకుండా మన సమాజానికి కూడా లాభాన్ని కలిగించవచ్చు. ఆత్మ శక్తిని అవలంబించడానికి మనసు చాలా నిర్మలంగా ఉండాలనేది ప్రాథమిక విషయం. మనోనిశ్చలత లేని వారు ఆత్మ శక్తి కోసం ప్రయత్నం చేయడం కష్టమే. మనస్సుకి నిశ్చలత కలగడం కోసం నువ్వు తామస లక్షణాలను త్యజించాలి. తామసము సర్వ అనర్థాలకు మూలం. మనసులో విచారానికి కాని ఈర్షకు కానీ అవకాశం ఇవ్వకూడదు. మరియు ఈ అతీంద్రియ శక్తులను ఉపయోగించి ధనాన్ని ఆర్జించే ప్రయత్నం చేయవద్దు. దాని గురించి ఆలోచించకూడదు. అలాంటి స్వార్థ ప్రయోజనాల కోసం ఎప్పుడూ ఆలోచించి కలత పెట్టుకోకూడదు. మన అంతరంగ శత్రువులు అయిన కామ క్రోధ మోహ మొదలైన వాటిని జయించడానికి దయాగుణం, సత్యం, శౌచం అలవర్చుకోవాలి. ఆ తర్వాత ధారణ, ధ్యానం మొదలైన వాటిని సాధన చేయాలి.

ఆత్మ శక్తి సాధించడానికి ప్రధానమైన మనోనిశ్చలతను సంపాధించడం కోసం నిరంతరం ధ్యానాన్ని అవలబించడం చాలా అవసరం. ఇలా ప్రతీ రోజూ ఒకే సమయంలో, కొంత కాలం పాటు ధ్యానాన్ని సాధన చేయడం వలన మన మనసు ఒకే విషయం పై దృష్టిని కేంద్రీకృతం చేయగల సామర్థ్యం వస్తుంది.

మన మనసులో విశ్వమానససోదర తత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి. మన హృదయం లో ప్రేమకు నిలయం కావించాలి. ఇతరులు నిన్ను ఎలా ప్రేమించాలో , ఇతరులు సహాయం ఎలా చేయాలి అని మనం ఆపేక్షిస్తామో అలాగే మనం కూడా ఇతరుల పట్ల ఆ విధంగా ప్రవర్తించాలి.

అదే విధంగా ఆత్మ శక్తి సాధన కోసం ప్రయత్నం చేస్తున్నపుడు నువ్వు నీకు ఉన్న చెడు అలవాట్లకు స్వస్తి చెప్పాలి.

నీ హృదయం లో అగోచరమైన అతి అద్భుతమైనది అయిన ఒక గొప్ప శక్తి ఉంది అనే విషయం ఏరోజూ మర్చిపోకూడదు. నీ విశ్వాసం ఆత్మ శక్తి సంపాదనకు ప్రదానం అనే విషయం తెలుసుకోవాలి. నువ్వు సంపాదించిన ఆత్మ శక్తి ప్రభావం వల్ల ఎటువంటి కార్యాన్ని అయినా సాదించగలవని భావించాలి. విద్యుత్ శక్తిలా నువ్వు ఆత్మ శక్తిని అనేక విధాలుగా ఉపయోగించగలనని మనసు లో భావించాలి.

ఆత్మ శక్తిని అలవర్చుకోవడానికి ఏకాగ్రత అత్యంత అవసరం. ఏకాంతం లో ప్రశాంతంగా కూర్చుని ఆత్మ శక్తి సంపాదన కోసం ప్రయత్నం చేయడం చాలా ముఖ్యం. ఏకాంత ప్రదేశంలో మనసు ఇతరా విషయాలపై ప్రసరించడానికి అవకాశం తక్కువ ఉంటుంది. నీ యొక్క ఆత్మ శక్తి సాధన కోసం ఒక ఏకాంత ప్రదేశాన్ని ఎన్నుకుని ఆ ప్రదేశంలో బాహ్య ప్రపంచానికి సంబంధించిన ఎటువంటి శబ్దాలు, ఏ విధమైనటువంటి వస్తువులు లేకుండా చూసుకోవాలి.

మన మనసులో సందేహానికి హృదయం లో ఎటువంటి అవకాశం ఇవ్వకూడదు . నేను ఆత్మ శక్తిని సంపాదించగలనా లేదా అని ఏ రోజూ కూడా సంధేహించడం మంచిది కాదు. సంధేహం మన హృదయం లో ప్రవేశిస్తే అధైర్యం కూడా మన హృదయం లో చాలా ఈజీగా ప్రవేశించి సాధనా భ్రష్టత అవుతుంది.

ఆత్మ శక్తి కలిగిన సాధకుడు తన మనోగతాన్ని ఇతరులకు తెలియనీయకుండా తన ఆత్మ శక్తి ప్రభావం తో ఇతరుల మనోగతం యొక్క రహస్యాలను బయటకు తెలియపర్చగలడు. అతను తన పనుల విషయంలో కానీ, మాటల విషయం లో కానీ తన సాధనా రహస్యాలు ఏ మాత్రం కూడా బయటకు తీసుకొని రాడు. మరియు తన మాటల నేర్పుతో ఇతరుల మనోగత రహస్యాలను వారి చేత చెప్పించగలడు.

ఆత్మ శక్తి కలిగిన సాధకులు సామాన్య ప్రజలను వశీకరణ చేయడం, మరియు ఆత్మ శక్తిని ప్రయోగం చేయడం చాలా రహస్యం గా ఉంటుంది. ఆత్మ శక్తిని మనపై ప్రసరిస్తూన్నట్లు మనకు కూడా తెలియదు. అంటే అంత రహస్యం గా ఉంటుంది.

ఆత్మ శక్తి లేక ఆకర్షణ శక్తి కలిగిన వారు తనకి ఉన్న ఆత్మ శక్తిని గురించి ఇతరులతో ఏ విధంగా కూడా ప్రస్తావించడు. పైగా వితండ వాదాలకు పోడు. అతడిని ఇతరులు చూసిన వెంటనే ప్రేమ, అనురాగం ప్రకటిస్తారు కానీ ద్వేషం, క్రోదం, ఈర్ష్య మొదలైంది కనబడవు. అటువంటి సాధకులు ఇతరులతో మాట్లాడేటప్పుడు చాలా వినయంగా, శాంతంగా మాట్లాడుతూ ఉంటారు. ఇతరులు చెప్పే మాటలను ఎంతో శ్రద్ధగా, ఓర్పుతో వింటారు. ఆ విధంగా చేయడం వలన తనతో మాట్లాడే వారికి తన విషయం లో మంచి అభిప్రాయం ఏర్పడేందుకు ప్రవర్తిస్తారు.

ఆత్మ శక్తి కలిగిన వారు నిందా, స్తుతి మొదలైన వాటిని పరిగణించరు. అతని భావం ఎప్పుడూ ఉత్తమోత్తమమైన ఆశయాలను మాత్రమే కాంక్షిస్తూ ఉంటారు. అతను తన కష్టాలను గురించి ఏ రోజూ కూడా ఇతరులతో చెప్పరు. జీవిత రహస్యాన్ని కాపాడుకుంటారు.

ఆత్మ శక్తి హీనుడు మాత్రం రహస్యాలను గోప్యంగా ఉంచలేడు. అతడు తన రహస్యాలను కానీ ఇతరుల రహస్యాలను కానీ దాచడం విషయం లో శక్తి హీనుడై ఉంటాడు.

## విశాఖలో విల్లాసం ప్రాజెక్టు ఆవిష్కరణ



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): పదకొండు ఎకరాల విస్థీర్ణం కలిగిన ప్రదేశం నందు విల్లాసం పేరిట 62 విల్లాలు నిర్మించనున్నట్లు నిర్వాహకులు ఉత్సాహపూరితంగా సగర్వంగా ఈరోజు ప్రకటించారు. ఇది తమ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని, విశాఖపట్నం నగరం లో ఈ రకమైన ప్రాజెక్టు ప్రప్రధమమని, వాస్తవికమైన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. ఈ విల్లాసం ప్రాజెక్టు కాపులుప్పాడ ప్రదేశం లో నిర్మించబడుతున్నాదని, ఈ ప్రాజెక్టునకు ఒక వైపున జాతీయ రహదారి, మరో వైపున బీచ్ రోడ్ రెండింటి తోటి అనుసంధానత కలిగి ఉండటమే కాక, పాఠశాలలు, విద్యాలయాలు, ఆరోగ్య సంరక్షణా కేంద్రాలు, షాపింగ్ సముదాయములు మరియు వినోద కేంద్రాలు వంటి సదుపాయములు అందుబాటులో కలిగి ఉన్నది.

ఈ విల్లాసం నగరానికి విలాస వంతమైన సౌకర్యవంతమైన విల్లాలను తీసుకు వస్తుంది అన్నారు. విల్లాసం ను ఏప్రియల్-2024 నాటికి పూర్తిచేసి అందచేస్తాము. విలాసవంతమైన జీవన సరళిని అనుభవించుటకు వినూత్నంగా విభిన్న శైలిలో రూపొందించిన సువిశాలమైన 17 రకాల విల్లాల నుండి తమకు నచ్చిన దానిని ఎంచుకోవచ్చునని తెలిపారు. ప్రతి విల్లా కూడ 100% వాస్తుకు అనుగుణంగా మరియు పరిసరాలు పచ్చదనం వెల్లివిరిసేలాగా డిజైన్ చేసినట్లు వివరించారు. ఈ విలాసవంతమైన ప్రత్యేక జీవన సరళిని గేటెడ్ కమ్యూనిటిలో విస్తృత శ్రేణి సకల సౌకర్యాలతో విల్లాసం అందిస్తున్నాది.

ఈ విల్లసం గేటెడ్ కమ్యూనిటి చక్కని ప్రణాళికా బద్ధంగా అంతర్గత (ఇన్నర్ ) రోడ్లు, ఇరువైపుల వరుస ప్లాంటేషన్ (చెట్ల పెంపకం) తోటి హరితదనం వెల్లివిరుస్తూ, చక్కని పర్యావరణం కలిగి మంచి విశ్రాంతిని అందిస్తాయి. అంతేకాక ఈ విల్లాసం నందు స్విమ్మింగ్ పూల్ (ఈతకొలను), జిమ్నాజియం (వ్యాయామశాల), ఇండోర్ బ్యాట్మింటన్ కోర్టు, సెలూన్/స్పా, బ్యాంకెట్ హాల్స్, కేఫ్ టేరియా, కన్వీనియన్స్ స్టోర్ మొదలైనటు వంటి అనేక సదుపాయములుతో కూడిన 32,000 చ.అడుగులలో క్లబ్ హౌస్ ఏర్పాటు చేయబడుతుంది అని చెప్పారు. అలాగే ఈ విల్లాసం నందు టెన్నిస్ కోర్టు, పిల్లల ఆట మైదానం, రిఫ్లెక్సాలజీ బాటలు, హాఫ్ బాస్కెట్ బాల్ కోర్టు, వలకట్టిన (నెట్ వేసిన) క్రికెట్ పిచ్, యాంఫీ థియేటర్ వగైరా వంటి అవుట్ డోర్ సౌకర్యాలు ఉంటాయి అన్నారు.

ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన విల్లాసం ప్రాజెక్టును గౌరవనీయులైన శ్రీ వై.ఎస్. రవీంద్రనాథ్ రెడ్డి, వై. ఎస్ రాగదీప్ రెడ్డి, వై.ఎస్. మాధుర్ రెడ్డి మన ముందుకు తెస్తున్నట్లు చెప్పారు. నిష్కళంకమైన డిజైన్, అంతరాయం లేకుండా నిర్వర్తించుట, మంచి పనితనం మరియు సకాలంలో విల్లాలు అందచేయుట కొరకు దేశం నలుమూలలు నుండి ఉత్తమ శ్రేణికి చెందిన నిపుణులు ( ఆర్కిటెక్ట్ లు, ఇంజనీరులు, ల్యాండ్ స్కేప్, MEP కన్సల్టెంట్స్ మొదలైన వారు) ప్రాజెక్టునందు నిమగ్నమై ఉంటారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించుట ఈ ప్రాజెక్టు కీలక అంశం మరియువివరాల పట్ల శ్రద్ధ వహిస్తుంది.

## అల్లూరు జిల్లా అరకులోయ



అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ఊటీ అరకులోయ పర్యాటక కేంద్రం కాబట్టి ఇక్కడకు ఎక్కడ ఎక్కడ నుండో అనేకమంది పర్యాటకులు వస్తూ వెళ్తూ ఉంటారు. అందువలన ఎవరు ఎటువంటి వారో తెలియదు కాబట్టి ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు కనుక ఏదైనా జరిగిన తర్వాత కేసులు కట్టి విచారణ చేసే కన్నా అసలు నేరం జరగక ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడానికి ముందే ప్రతి హెూటల్ లాడ్జిలకి షాపు యజమానులకు సీసీ కెమెరాలు పెట్టవలసిందిగా పోలీసు వారు నోటీసులు ఇవ్వడం జరిగింది. సెక్షన్ 149 ప్రకారంగా అలాగే పబ్లిక్ సెక్యూరిటీ ఆక్ట్ ప్రకారంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. దీంతో హెూటల్ యాజమాన్యం వారు పోలీసువారి ఆదేశాల ప్రకారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ విలేకరుల సమావేశం తెలియజేశారు. ప్రతి హెూటల్ కి వెళ్లి సీసీ కెమెరాలు ఫుటేజ్ లను పరిశీలించి తదుపరి హెూటల్ యాజమాన్యాన్ని అభినందించారు.

## ఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి అమర్ నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పూడిమడక సమీపంలోని సీతంపాలెం బీచులో ఏడుగురు విద్యార్థులు గల్లంతైన ఘటనపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. వెంటనే మంత్రి గుడివాడ అమర్ నాథ్ ను ఫోన్ లో సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని జగన్మోహనరెడ్డి మంత్రి అమర్ నాథ్ ను ఆదేశించారు. దీంతో హుటాహుటిన అమర్ ఘటనా స్థలానికి చేరుకుని జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. అప్పటికే సముద్ర అలల తాకిడికి చనిపోయిన గుడివాడ పవన్ మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చారు. బాధిత కుటుంబాన్ని మంత్రి అమర్ నాథ్ ఓదార్చారు. సముద్రంలో గల్లంతైన మిగిలిన వారి కోసం ముమ్మరంగా గాలించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చానని, ఇప్పటికే తాను ఫిరీస్ శాఖ అధికారులతో మాట్లాడానని చెప్పారు. అమావాస్య రాత్రిళ్లు కావడంతో గాలింపు చర్యలకు కొంత ఇబ్బందిగా వుందని, అయినప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి అని చెప్పారు. గల్లంతైన వారు సురక్షితంగా బయటకు రావాలని దేవుని ప్రార్థిస్తున్నానని మంత్రి అమర్ నాథ్ చెప్పారు. ఘటనా స్థలానికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, సుధీర్ వర్మ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ సుభాష్ పఠాన్ శెట్టి, ఎస్పీ గౌతమి శాలి తదితరులు చెరుకున్నారు.

## కాపు సంక్షేమ సేనలో నూతన నియామకాలు



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): ఈరోజు విశాఖపట్నం జిల్లా కాపు సంక్షేమ సేన విశాఖపట్నం నగరంలోని పలు మునిసిపల్ వార్డులకు సిటీ వైస్ ప్రెసిడెంట్ కురెళ్ళ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ చేతుల మీదుగా పలువురికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. 10వ వార్డుకు బసవ హరే రాంబాబు, 15వ వార్డుకు సాయన కొండలరావు, 25వ వార్డుకు ఇల్లాపు మురళి, 28వ వార్డుకు గుర్రం కనకారావు , 29వ వార్డుకు T. శ్రీనివాసరావు, 42వ వార్డుకు జొన్నాడ కుమార్, 48వ వార్డుకు ఉప్పులూరి జయరాం శ్రావణ్ కుమార్, 50వ వార్డుకు గొర్లె రాము నాయుడులను వార్డు ప్రెసిడెంట్‌గా నియమించడం జరిగింది.

ఈ సందర్భంగా విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి అయినటువంటి గుర్రాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ చేగుండి హరి రామ జోగయ్య గారు స్థాపించిన కాపు సంక్షేమ శాఖ మనమందరము కలిసికట్టుగా పనిచేస్తూ కాపులకు రాజ్యాధికారం దిశగా పనిచేయాలని చెప్పడం జరిగింది.

## సింగనబందలో గడప గడపకు మన ప్రభుత్వం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం సింగనబంద లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ప్రజలు బారీ బైక్ ర్యాలీ తో ప్రారంభించి అడుగు అడుగున సాదర స్వాగతం పలికారు. అనంతరం అవంతి సింగనబంద, కృష్ణంరాజు పేట, మద్దిల పేట లో ఇళ్ళు తిరిగి ప్రజలు వద్దకు వెళ్ళి సంక్షేమ పథకాలు కోసం అడిగితెలుసుకోగా జగనన్న ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు అన్నీ అర్హత ఉన్న ప్రతీ ఇంటికి అందాయని సంతృప్తి చెందామని సంతోషం వ్యక్తం చేశారు.

సింగనబంద పంచాయితీ లో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగగా తాగునీటి కొళాయి లు వేయాలని, హౌసింగ్ పెండింగ్ బిల్స్, సదరన్ సర్టిఫికెట్ లు చేయించాలని, విద్యుత్ లైట్లు - స్తంబాలు వేయాలని, ఇంటర్నల్ రోడ్లు వేయాలని అడగగా సమస్యలు ఓపికతో విని నేనున్నాను అని భరోసా ఇచ్చి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన అవంతి శ్రీనివాసరావు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి యంపిపి వాసురాజు, వైస్ యంపిపి బోని బంగారు నాయుడు, జెడ్పిటీసి గాడు వెంకటప్పడు, సర్పంచ్ లు గాడు వెంకట నారాయణ, లచ్చుబుగత రామారావు, కాదా సూర్య నారాయణ, నాయకులు దాట్ల పెదబాబు, చెల్లూరు పైడప్పడు, గాడు శ్రీను, అధికారులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధి స్కిల్ డెవలప్మెంట్ వద్ద ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్సభ్యుల విజ్ఞప్తి మేరకు ఓపెన్ జిమ్ ను వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ శనివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ ముడసర్లోవ వాకర్స్ ఎక్కువ ఉన్నందున ఓపెన్ జిమ్ అదనంగా ఇంకొకటి కావాలని మాకు కోరారు వెంటనే ఈ సమస్యను మేయర్ దృష్టికి తీసుకెళ్లి ఓపెన్ జిమ్ మంజూరు చేసి శంకుస్థాపన చేసారు .

ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మోహన్ రావు రాజబాబు మూర్తి ఈశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేతా దుర్గారావు పిల్లి వీర్రాజు కామేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంఅనకాపల్లి లో వేంచేసి ఉన్న సిరులు ప్రసాదించే సిరి మహాలక్ష్మి, త్రిశక్తి స్వరూపిణీ శ్రీ నూకంబిక అమ్మవారి శ్రావణ మాసోత్సవాలు అత్యంత వైభవం గా నిర్వహించేందుకు ఆలయ ఏర్పాట్లు చేశారు.ఈనెల .31 ఆదివారం లక్ష పుష్పార్చన, రెండవ శ్రావణ శుక్రవారం అనగా ఆగష్టు 5న లక్ష గాజుల అలంకరణ. 3వ శుక్రవారం పది లక్షలు రూపాయలు కరెన్సీ నోట్లతో అలంకరణ, 4 వ శుక్రవారం చీరలు అలంకరణ, 5 వ శుక్రవారం లక్ష పసుపుకొమ్ములు అలంకరణ తదితర కార్యక్రమాలుతో పాటుగా ప్రతి ఆదివారం ప్రముఖ రుత్విక్కులు, జాడ జగదీశ్ శర్మ నిర్వహణలో చండీ, ప్రత్యాంగిరా తదితర హెూమాలు అత్యంత దివ్యంగా నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమాలు అన్నీ, లోక శ్రేయస్సు కోసం సంకల్పం చేయడం ద్వారా ఇందు పాల్గొన్నవారికి సంపద, బలం చేకూరుతుంది... ఆయా రోజులలో వచ్చే తిథి, నక్షత్రాలు కు అనుగుణంగా నిర్వహించడం వలన శీఘ్రంగా సత్ఫలితాలు పొందుతారని తెలియచేసారు... రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు దాడి జయవీర్ , దాడి రత్నాకర్ తదితర పెద్దలు నిరంతరం సహకారం అందిస్తున్నారని కార్యనిర్వాహనాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలియచేసారు.. భక్తులు అందరూ తరలివచ్చి పై విశేష ఉత్సవాలలో పాల్గొని శక్తి, బలం, సిరి సంపదలు పొంది తరించాలని ఈవో కోరారు.

## ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ సత్యవతి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పూడిమడక సముద్రతీరం లో జరిగిన విషాద సంఘటనలో మరణించిన ఇంజనీరింగ్ విద్యార్థుల మృతదేహాలను ఎన్టీఆర్ ఆసుపత్రి కి ఈరోజు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ఎన్టీఆర్ ఆసుపత్రికి చేరుకుని మృతి చెందింన విద్యార్థులు తల్లిదండ్రులని పరామర్శించడం జరిగినది.

## ఆర్.బి.కె.ల ద్వారా రైతులకు సహాయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆర్ బి కే ల సిబ్బందిని ఆదేశించారు.

ఆమె చోడవరం మండలం పకీర్ సాహెబ్ పేట, గజపతినగరం, చాకిపల్లి గ్రామాల రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మొదలైనవన్నీ ఆర్బీకేల ద్వారానే సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతులందరికీ ఆర్.బి. కే.ల పట్ల పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

# పెరుగుతో శాండ్ విచ్



శాండ్ విచ్ అనగానే చాలా మందికి నోరూరుతుంది. ఇది చాలా హెల్దీ ఫుడ్. స్నాక్ ఐటెంగా శాండ్ వించ్ ను తినడానికి చాలా మంది ఇష్టపడతారు. ఉదయం వేళ బ్రేక్ ఫాస్ట్ గా కూడా తింటారు. శాండ్ విచ్ లో చాలా రకాలు ఉన్నాయి. ఎవరి అభిరుచికి తగ్గట్లు వారు శాండ్ విచ్ ను తయారు చేసుకుని లొట్టలేసుకుంటూ తినాల్సిందే.

పెరుగు శాండ్ విచ్ అయితే ఆరోగ్యానికి ఆరోగ్యం.. రుచికి రుచిగా ఉంటుంది.

కావాల్సిన పదార్థాలు: 1. బ్రెడ్ - 4 స్లైస్ లు 2. క్యారెట్ - 1 3. చక్కెర పొడి - అవసరంమేరకు 4. స్వీట్ కార్న్ - 1/4 కప్పులు 5. క్యాబేజీ - 3/4 కప్పులు 6. మిరియాలు - రుచి కోసం 7. క్యాప్సికం - 1/4 కప్పులు

ఎలా తయారు చేయాలి: మొదట మంచి గడ్డ పెరుగు తీసుకోవాలి. దానిని ఒక గుడ్డలో వేసి నీళ్లు పోయేలా గట్టిగా కట్టి వడకట్టాలి.ఓ రెండు గంటల వరకు దానిని పక్కన పెట్టాలి. ఆ సమయం వరకు పెరుగులోని నీరంతా పోతుంది. తర్వాత గుడ్డలోని పెరుగును వేరు చేయాలి. అలోపు స్వీట్ కార్న్ ఉడకబెట్టాలి.

నీరు వేరు చేసిన పెరుగును ఓ గిన్నెలో తీసుకోవాలి. ముందుకు ఉడకబెట్టి పక్కన పెట్టిన స్వీట్ కార్న్, క్యాబేజీ తురుము, సన్నగా తరిగిన క్యారెట్, చిన్నగా కోసి పక్కన పెట్టుకున్న క్యాప్సికం వేసి బాగా కలపాలి. తర్వాత అందులో కొద్దిగా చక్కెర పొడి, రుచికి సరిపడా ఉప్పు, కొన్ని మిరియాలు వేసి మిక్స్ చేయాలి.

తర్వాత బ్రెడ్ స్లైస్ లను తీసుకుని వాటి అంచులను కట్ చేసుకోవాలి. తయారు చేసి పక్కన పెట్టుకున్న పెరుగు మిశ్రమాన్ని బ్రెడ్ పైన సమాంతరంగా పరుచుకోవాలి. దానిపై మరో బ్రెడ్ స్లైస్ పెట్టుకోవాలి.

బ్రెడ్ పచ్చిగా తినడం ఇష్టం లేకపోతే.. బ్రెడ్ స్లైస్ లను టోస్ట్ చేసుకోవాలి. తర్వాత వాటిపై పెరుగు మిశ్రమాన్ని పరుచుకోవాలి.

# ఐస్‌తో ముక్కలతో ముఖంపై నిగారింపు



అందమైన ముఖం..నిగనిగలాడే చర్మం అందరూ కోరుకుంటారు. కొన్ని సూచనలు, చిట్కాలు పాటిస్తే కచ్చితంగా సాధ్యమౌతుంది. అదే సమయంలో చర్మ సంబంధిత సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు.

మృదువైన, నిగనిగలాడే చర్మం కోసం చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటాం. కొంతమందైతే మార్కెట్‌లో లభించే విలువైన ఉత్పత్తుల్ని కూడా వినియోగిస్తుంటారు. అయినా ఆశించిన ప్రయోజనాలు లభించవు. కానీ సులభమైన ఇంటి చిట్కాలు పాటిస్తే మీరు కోరుకున్న అందమైన ముఖ వర్ఛస్సు, నిగనిగలాడే చర్మం మీ సొంతమౌతుంది. ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజమే. కేవలం ఐస్ ముక్కలతోనే మీరు కోరుకున్నది సాధించవచ్చు. క్రమం తప్పకుండా ఐస్ ముక్కలు ముఖానికి రాస్తుంటే..చర్మ సంబంధిత సమస్యలు దూరమౌతాయి. అంతేకాదు ఏజీయింగ్ లక్షణాలు కూడా దూరమౌతాయి. చర్మం కాంతివంతమౌతుంది. అయితే ఐస్ ముక్కల్ని ముఖానికి ఎలా రాయాలి, సరైన పద్ధతేంటో తెలుసుకుందాం..

ముఖానికి ఐస్ ముక్కలు రాయడం వల్ల ముఖం టైట్‌గా, ఫిట్‌గా ఉంటుంది.చర్మంపై పెద్దసైజులో ఉన్న రంధ్రాలు తగ్గుతాయి. దాంతోపాటు ముడతలు, ఫైన్ లైన్స్ కూడా తగ్గుతాయి. మీరు యవ్వనంగా కన్పిస్తారు. ముఖంపై ఐస్ ముక్కలు క్రమం తప్పకుండా రాస్తుండటం వల్ల చర్మంలో రక్త ప్రసరణ మెరుగౌతుంది. దాంతోపాటు చర్మపు అలసట తొలగిపోతుంది. అంటే చర్మం నిగారింపు వస్తుంది. ముఖానికి ఇన్‌స్టంట్ గ్లో లభిస్తుంది.

సాధారణంగా ఎండల్లో, కాలుష్యంలో ఎక్కువ సమయం గడుపుతుంటాం. దీనివల్ల చర్మ మంట పుట్టడం వంటి సమస్యలు ఎదురౌతుంటాయి. చర్మం ఎర్రగా మారిపోతుంటుంది. చర్మం మండుతున్నప్పుడు ఐస్ రాయడం మంచి విధానం. ఐస్ రాయడం వల్ల చర్మానికి కూలింగ్ చేరుతుంది. ఐస్ అనేది చర్మంపై ఉండే ఆయిల్‌ను శుభ్రం చేసేందుకు లేదా దూరం చేసేందుకు దోహదపడుతుంది.పెద్ద సైజులో ఉండే రంధ్రాల్ని చిన్నవిగా చేస్తాయి. ఫలితంగా పింపుల్స్ తగ్గుతాయి. చర్మంపై ముందు నుంచే ఉన్న పింపుల్స్ వాపు తగ్గుతాయి. దాంతోపాటు కొత్తగా పింపుల్స్ రాకుండా చేస్తాయి.

# సింపుల్ టిప్స్‌తో.. కీళ్ల నొప్పులు మాయం..!

గతంలో 60 ఏళ్లు దాటిన తర్వాత కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు ఇబ్బంది పెట్టేవి. కానీ ఈరోజుల్లో చిన్న వయసు వారు ఈ సమస్యలు స్టార్ట్ అవుతున్నాయి. ఈ సమస్య ఉంటే.. లేస్తే కూర్చోలేరు, కూర్చుంటే లేవలేరు. అసమతుల్య జీవనశైలి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చిన్నవయసులోనే కీళ్లనొప్పుల సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో కీళ్ల నొప్పులు మరింత ఎక్కువగా ఉంటాయి. ఆర్థ్రైటిస్ సమస్య ఉంటే, ఈ నొప్పి మరింత తీవ్రంగా ఉంటుంది. ఈ సీజన్‌లో తేమ వల్ల కీళ్ల నొప్పులు మొదలవుతాయి. చల్లని వాతావరణం కీళ్లపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. తేమ స్థాయిలు, వాతావరణ పీడనం, ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల కారణంగా.. వర్షాలు ప్రారంభమైన వెంటనే చాలా మందికి కీళ్ల నొప్పులు బాధిస్తాయి. కండరాలు గట్టిపడటం వల్ల.. ఈ నొప్పులు మరింత ఎక్కువవుతాయి. మారుతున్న వాతావరణం.. కీళ్ల నొప్పులకు మధ్య సంబంధం ఉంటుందని వైద్యులు అంటున్నారు. చల్లని వాతావరణం మీ కీళ్లపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. తేమ ఎక్కువగా ఉంటే రక్తం చిక్కగా అవుతుంది. ధమనులలో రక్తపోటు పెరుగుతుంది. రక్తాన్ని పంపిణీ చేయడానికి శరీరం కష్టపడాల్సి ఉంటుంది. కీల్ల చుట్టూ ద్రవం సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల నొప్పి మరింత ఎక్కువగా ఉంటుంది.



వర్షాకాలంలో కీళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడానికి ఆయుర్వేద డాక్టర్ ఐశ్వర్య సంతోష్ కొన్ని సూచనలు చేశారు. కీళ్ల నొప్పులు తగ్గించే కొన్ని చిట్కాలను ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో షేర్ చేసుకున్నారు. వర్షాకాలంలో వాత దోషం పెరుగుతుందని, దీనివల్ల కీళ్ల నిప్పులు పెరుగుతాయని డా. ఐశ్వర్య వివరించారు. కీళ్ల నొప్పులను తగ్గించడానికి కొన్ని ఆయుర్వేద పద్ధతులను ప్రయత్నించవచ్చని అంటున్నారు.

మీ ఆహారంలో ఇవి తీసుకోండి..

వర్షాకాలంలో కీళ్ల నొప్పులు ఇబ్బంది పెడుతుంటే.. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆహారంలో మెంతులు, అల్లం, పసుపును చేర్చుకోవాలని డా. ఐశ్వర్య సంతోష్ అన్నారు. తీపి, పులుపు, ఉప్పు రుచులను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పొడిగా ఉన్నవి, చల్లని ఆహారానికి దూరంగా ఉండండి.

మసాజ్ చేయండి..

వర్షాకాలంలో కీళ్ల నొప్పులు నుంచి ఉపశనమం పొందాలంటే.. రోజూ గోరువెచ్చని నువ్వుల నూనెతో మసాజ్ చేసుకోండి. దీనితో పాటు, రోజూ వేడి నీటితో స్నానం చేయండి. వేడి నీటి స్నానం నొప్పుల నుంచి ఉపశమనం ఇస్తుంది.

ఆహారం వేడిగా తినండి..

వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉండటం, చల్లగా ఉండడం వల్ల కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తాయి. మీరు చల్లని ఆహారం తీసుకుంటే.. శరీరంలో వాత దోషం పెరుగుతుంది. వర్షాకాలంలో వేడి వేడి ఆహారం తీసుకోవాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఈ కాలంలో వేడి నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు. మీ ఆహారాన్ని నెయ్యి, నువ్వుల నూనెతో తయారు చేసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు.

**వ్యాయామం చేయండి..** తేలికపాటి వ్యాయామం, కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మీరు మెట్లను ఎక్కడం కూడా.. ఓ వ్యాయామంలా ఉంటుంది. కానీ ఎక్కువ సార్లు మెట్లు ఎక్కకుండా జాగ్రత్తపడండి. అధిక శ్రమ వల్ల కూడా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశం ఉంది.

# తేనె బెల్లీ ఫ్యాట్ కరుగుతుంది

ఈ మధ్యకాలంలో బెల్లీ ఫ్యాట్ పెద్ద సమస్యగా మారింది. దీనిని కరిగించడం అంత ఈజీ కాదు. బెల్లీ ఫ్యాట్ పెరిగితే ఆరోగ్యానికీ హాని జరుగుతుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంది. బిజీబీజీ లైఫ్‌స్టైల్ కారణంగా, జిమ్‌కు వెళ్లడం, వ్యాయామం చేయడానికి సమయం ఉండదు. బెల్లీ ఫ్యాట్ ఎక్కువగా ఉన్నవాళ్లు.. తగ్గించుకోవాలి అనుకుంటున్నారా..? అయితే మీ సమస్య పరిష్కరించడానికి, తేనె మీకు సహాయపడుతుంది. తేనెలో చక్కెర అధికంగా ఉంటుంది, అయితే ప్రాసెస్ చేసిన చక్కెరతో పోలిస్తే, దీనిలో విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చక్కెర తీసుకుంటే శరీరంలో క్యాలరీలు, బరువు రెండూ పెరుగుతాయి. కాని, తేనె మితంగా తీసుకుంటే, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం వంటి మినరల్స్‌తో పాటు, విటమిన్ సి, విటమిన్ బి వంటి విటమిన్లు, ప్రొటీన్లు కూడా ఉంటాయి. దీనిలో ఫ్యాట్ ఉండదు, బరువు తగ్గాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్. అమెరికన్ కాలేజ్ ఆఫ్ న్యూట్రిషన్ పరిశోధన ప్రకారం, తేనె ఆకలిని తగ్గించడంలో సహాయపడుతుంది. నిద్రవేళకు ముందు తేనెను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల క్యాలరీలు బర్న్ అవుతాయి.

వెల్లుల్లి, తేనె జలుబు, దగ్గు చికిత్సకు, బరువు తగ్గడానికి సహాయపడే సాంప్రదాయ ఔషదాల్లో ఒకటి. తేనెలో వెల్లుల్లి కలిపి తింటే శరీరంపై అనుకూలమైన ప్రభావాలను చూపుతుంది. వెల్లుల్లి తేనెను తినడం ద్వారా.. జీవక్రియ వేగంగా పనిచేస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి తేనె మిశ్రమాన్ని రోజూ ఉదయం తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఈ మిశ్రమం తీసుకుంటే బరువు తగ్గడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.

**తేనె, దాల్చిన చెక్క..** దాల్చినచెక్క అనేక వ్యాధుల చికిత్సలో ఎన్నో ఏళ్లుగా వాడుతున్నారు. దాల్చినచెక్క ఆహార రుచిని పెంచడమే కాకుండా, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు ప్రతి రోజూ గ్రీన్ టీలో ఒక టీ స్పూన్ తేనె, అర టీస్పూన్ దాల్చిన చెక్క వేసి తీసుకుంటే మంచిది. దాల్చిన చెక్క పొడితో కలిపి తీసుకుంటే జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**పాలు, తేనె..** పాలలో ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. ప్రతి రోజూ పాలు తాగితే ఆరోగ్యానికి మంచిది. మీరు పాలలలో ఒక స్పూన్ తేనె వేసుకుని తాగితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది, ఆకలిని తగ్గిస్తుంది. ఈ పాలు తాగితే హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. బెల్లీ ఫ్యాట్ కరుగుతుంది.



తేనె, నిమ్మరసం..

బరువు తగ్గడానికి తేనె, నిమ్మరసం బెస్ట్ ఆప్షన్. ఒక గ్లాసు నీటిలో కొద్దిగా తేనె, నిమ్మరసం కలుపుకుని ప్రతిరోజు తాగితే శరీరంలో ఉన్న ఫ్యాట్ త్వరగా కరుగుతుంది. అంతేకాకుండా నిమ్మరసం మిమ్మల్ని ఎక్కువసేపు రిఫ్రెష్‌గా ఉంచుతుంది. ఈ మిశ్రమం శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది. తేనె, నిమ్మరసం కడుపు సమస్యలకు ఔషదంలా పనిచేస్తుంది.

**మరిన్ని ఉపయోగాలు..** తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. దగ్గు, జలుబు ఉన్నప్పుడు గ్లాసు గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తాగితే త్వరగా ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది తీసుకుంటే టైప్ డయాబెటిస్, గుండె జబ్బుల సమస్యలు దరిచేరవు. తేనె హార్ట్‌బీట్‌ను క్రమబద్ధీకరిస్తుంది.

# రక్తహీనత ప్రాణానికే ప్రమాదం



రక్తహీనత మీ ఆరోగ్యానికి సవాలుగా మారుతుందని మనందరికీ తెలుసు. అయితే దీని లక్షణాలు ఏమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు రక్తహీనత నుండి ఎలా బయటపడాలి అనే విషయాలు తెలుసుకోవాలి. మీరు అన్ని వేళలా అలసిపోతున్నారా? ముఖం పాలిపోయిందా? తలనొప్పి కారణంగా మీ ముఖ్యమైన కార్యాలయ సమావేశాన్ని దాటవేస్తున్నారా? అయితే జాగ్రత్త. ఎందుకంటే ఇది మీ శరీరంలో ఐరన్ లోపాన్ని సూచిస్తుంది. మీకు ఐరన్ లోపం ఉన్నట్లయితే, మీరు అల్లోపతి కాకుండా ఒక ఎంపిక అయితే ఆయుర్వేదం మీకు రక్షణ కల్పిస్తుంది.

రక్తహీనతకు అనేక సవాళ్లు ఉన్నాయి. తరచుగా మనం తినే ఆహారంపై దృష్టి సారిస్తాము. తినే ఆహారంలో తగినంత ఐరన్ లేనప్పుడు, అది శరీరంలో ఐరన్ లోపాన్ని చూపుతుంది. ఈ పరిస్థితిలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. మనం ఆహారం మరియు కొన్ని ఆయుర్వేద చిట్కాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు.

ఐరన్ లోపానికి ఆయుర్వేదం ఒక వరం. ఎందుకంటే ఇది మీ ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలను కలిగి ఉంది. ఆయుర్వేదం మరియు చికిత్సలు ఇనుము లోపాన్ని సరిచేయడానికి మీకు సహాయపడతాయి.

**రక్తహీనత ఎలా వస్తుంది?** శరీరానికి అవసరమైన ఖనిజ ఐరన్ లేనప్పుడు ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఐరన్ లోపానికి కారణాలు తక్కువ ఐరన్ ఆహారాలు తినడం, ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, భారీ ఋతు రక్తస్రావం, ఏదైనా కారణం నుండి రక్తం కోల్పోవడం లేదా అంతర్గత రక్తస్రావం. ఐరన్ లోపం యొక్క లక్షణాలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, రక్తహీనత, తలనొప్పి, తల తిరగడం, దెబ్బతిన్న జుట్టు మరియు చర్మం పొడిబారడం, నాలుక వాపు, దడ మరియు గోళ్లు.

**ఇనుము అవసరం :** ఎర్ర రక్త కణాలలో కనిపించే హిమోగ్లోబిన్‌ను తయారు చేయడానికి శరీరానికి ఇనుము అవసరం, ఇది కణాలను శరీరం అంతటా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లేలా చేస్తుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లేనప్పుడు, కణజాలం మరియు కండరాలు సమర్థవంతంగా పనిచేయడానికి తగినంత ఆక్సిజన్‌ను అందుకోలేవు మరియు దీనిని రక్తహీనత అంటారు. మీరు అలాంటి పరిస్థితులు మరియు లక్షణాలను కనుగొంటే, మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విస్మరించకూడదు. తగిన చికిత్స పొందడం చాలా అవసరం.

ఎర్ర రక్త కణాలలో కనిపించే హిమోగ్లోబిన్‌ను తయారు చేయడానికి శరీరానికి ఇనుము అవసరం, ఇది కణాలను శరీరం అంతటా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లేలా చేస్తుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లేనప్పుడు, కణజాలం మరియు కండరాలు సమర్థవంతంగా పనిచేయడానికి తగినంత ఆక్సిజన్‌ను అందుకోలేవు మరియు దీనిని రక్తహీనత అంటారు. మీరు అలాంటి పరిస్థితులు మరియు లక్షణాలను కనుగొంటే, మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విస్మరించకూడదు. తగిన చికిత్స పొందడం చాలా అవసరం.

**ఆయుర్వేద పరిష్కారం :** ఐరన్ లోపాన్ని తొలగించడానికి మనం వర్తించే అనేక ఆయుర్వేద నివారణలు ఉన్నాయి.దీని కోసం, ఎర్రటి బీట్‌రూట్ రసంలో జామకాయ రసాన్ని కలపడం వల్ల ఎర్ర రక్త కణాలు తిరిగి క్రియాశీలం అవుతాయి మరియు శరీరానికి కొత్త ఆక్సిజన్ అందుతుంది. కాబట్టి ఇలా చేయడం వల్ల చర్మంలో రక్తహీనత తగ్గుతుంది.

2-3 టీస్పూన్ల మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఈ గింజలను అన్నంలో వేసి ఉడికించాలి. అవసరం మేరకు ఉప్పు వేసుకొని ఒక నెల రోజులు తింటే ఐరన్ లోపాన్ని సరిచేయవచ్చు. మీరు అరకప్పు యాపిల్ జ్యూస్ మరియు అరకప్పు బీట్‌రూట్ రసం కూడా కలపవచ్చు. కొంచెం తేనె వేసి బాగా కలపాలి.

నల్ల నువ్వులను గోరువెచ్చని నీటిలో కనీసం 2 గంటలు నానబెట్టండి. దీన్ని పేస్ట్‌లా చేసి, ఈ మిశ్రమానికి తేనె కలపండి. తర్వాత బాగా మిక్స్ చేసి, ఒక గ్లాసు పాలలో కలిపి రోజూ తినాలి. దీనితో పాటు, మీ బ్లడ్ కౌంట్ పెంచడానికి దానిమ్మపండు తినండి. హిమోగ్లోబిన్ కౌంట్ పెంచడానికి అరటిపండ్లను తినవచ్చు. రోజూ యోగా, వ్యాయామం చేయవచ్చు. బచ్చలికూర, బఠానీలు, బీన్స్, ఎండుద్రాక్ష, ఆప్రికాట్లు, చిక్కుళ్ళు, గుమ్మడికాయ గింజలు, బ్రోకలీ మరియు తృణధాన్యాలు తినండి.

రాత్రిపూట నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను మరుసటి రోజు ఉదయం 10-15 తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరగడమే కాకుండా రక్తహీనతలో సాధారణమైన మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఐరన్ అధికంగా ఉండే ఆహారాలతో పాటు, నిమ్మకాయలు, నారింజ మరియు టమోటాలలో విటమిన్ సి కూడా ఉంటుంది, ఇది ఇనుమును బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. అందువల్ల, అటువంటి పరిస్థితులను పరిష్కరించడానికి ఇది సహాయపడుతుంది.

# గ్రీన్ టీ వల్ల ప్రయోజనాలు



గ్రీన్ టీ వల్ల ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి. దీని గురించి నేడు చాలా మంది తెలుసుకుని తమ డైట్‌లో చేర్చుకుంటున్నారు. అయితే దీనిని తీసుకోవడం బరువు తగ్గడం ముఖ్యమైన బెనిఫిట్ అయితే, తాజాగా దీనిని తీసుకోవడం వల్ల డయాబెటీస్ కూడా కంట్రోల్‌లో కూడా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. 2,194 మంది పాల్గొనే 27 అధ్యయనాల విశ్లేషణ ఆధారంగా గ్రీన్ టీ తాగడం వల్ల గ్లైసెమిక్ నియంత్రణ జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రజెంట్ ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యల్లో మధుమేహం కూడా ఒకటి. శరీరంలో అనేక మార్పుల వల్ల అధిక బరువు పెరుగుతారు. ఈ కారణంగా షుగర్ వ్యాధి కూడా పెరుగుతుంది.

గ్రీన్ టీ, కామెల్లియా సినెన్సిస్ ఆక్సిడైజ్ చేయని ఆకుల నుండి తయారు చేసిన తక్కువగా ప్రాసెస్ చేసిన టీ. అందువల్ల దీనిని తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటీస్ కంట్రోల్ అవుతుంది. చక్కెరతో నిండిన సోడాలు, ఎనర్జీ డ్రింక్స్‌కి ఇది గొప్ప ప్రత్యామ్నాయం. మీరు బరువు తగ్గినప్పుడు మీ ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతారు. రక్తంలో తక్కువ చక్కెర స్థాయిని కలిగి ఉంటారు. గ్రీన్ టీలో క్యాటెచిన్స్ ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ, శోషణను తగ్గించడం ద్వారా ఇన్సులిన్ నిరోధకత ప్రభావాలనుత గ్గించే ప్రయత్నం చేస్తాయి.

ఓ గ్రీన్ టీ డిప్ బ్యాగ్‌లో సున్నా కేలరీలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ హెల్దీ డ్రింక్‌లో ఎక్కువస్థాయి యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో మధుమేహం, జీవక్రియ వ్యాధుల ప్రమాదాన్ని పెంచే కొవ్వుని కరిగించడమే కాకుండా బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి.

అయితే కేవలం గ్రీన్ టీ తాగడం వల్లే షుగర్ కంట్రోల్ అవ్వదని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సరైన ఆహారం, ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల కూడా షుగర్ కంట్రోల్ అవుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర శాతం తగ్గుతుంది.

**ఎంత తీసుకోవాలి..** అయితే గ్రీన్ టీ మంచిది కదా అని ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. నిపుణుల ప్రకారం గ్రీన్ టీ తాగాలనుకుంటే రోజుకి 2 కప్పులకి మించి తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఇలా తీసుకోవడం వల్ల అతిగా మూత్రం రావడం, ఇతర సమస్యలు వస్తాయి. కాబట్టి మధుమేహాన్ని కంట్రోల్ చేసుకోవాలనుకునేవారు సరైన జీవన విధానం ద్వారే ఆ సమస్యని కంట్రోల్ చేసుకుంటారు.

# కాపుల మనోభావాలు దెబ్బతీసిన సీఎం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సీఎం జగన్ మోహన్ రెడ్డి కాపు నేస్తం పథకం ప్రారంభించడానికి వచ్చి కాపుల మనోభావాలు కించపరిచేలా వ్యాఖ్యానించారని జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ అన్నారు.స్థానిక కాస్మో పాలిటన్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్ ను నేరుగా అడగదలచుకున్నా.. జిల్లాకు వచ్చినప్పుడల్లా ఎందుకు కాపుల మనోభావాలు దెబ్బ తీస్తున్నారని ప్రశ్నించారు. కాపులు ఓట్లు అమ్ముకునే వారని వ్యాఖ్యానించారని,దివంగత ముఖ్యమంత్రి వైస్,ప్రస్తుత ఎమ్మెల్యే ద్వారంపూడి కాపుల ఓట్లతో గెలవలేదా అని అన్నారు. గత ప్రభుత్వాలు కాపులకు అన్యాయం చేశాయన్నారు.2వేల కోట్లతో రాష్ట్రంలో రోడ్లు వేశామన్నారు ఎక్కడా కనిపించడం లేదన్నారు.ముఖ్యమంత్రి ఆస్తులు తాకట్టు పెట్టి నిధులు తెచ్చి పథకాలను నిర్వహిస్తున్నారన్నారు. గొల్లప్రోలు సభలో వలంటీర్లు, అంగన్వాడీలు బలవంతంగా కూర్చున్నారన్నారు. కాపులను విమర్శిస్తుంటే వైసీపీ కాపు నాయకులు ఎందుకు స్పందించలేదన్నారు.సీఎం జగన్ లంక గ్రామాల్లో పర్యటించి ప్రజల కష్టాలు మాట్లాడలేదన్నారు. జనసేన పార్టీ వరదబాధితులకు అన్ని రకాలుగా సాయం చేసిందన్నారు. వినతిపత్రం ఇస్తామన్న పాపానికి జనసేన నాయకులను హౌస్ అరెస్ట్ చేశారన్నారు.జనసేన పార్టీ రెండు సార్లు ఓడినా పవన్ కళ్యాణ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారన్నారు. పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి సీఎం, నాయకులు సరిపోరన్నారు. ఏలేరు కాలువ బాగుచేస్తానని సీఎం అన్నారు.. గతంలో పళ్లంరాజు నిధులు మంజూరు చేశారన్నారు. దీనిని మళ్ళీ ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. బటన్ నొక్కే ముందు లిస్టులలో ఉన్న గందరగోళం తొలగిస్తే బాగుండేదన్నారు. సీఎం ను జనసేన ప్రశ్నించే పరిస్థితి దాటిందని,ఇకపై గట్టిగా పోరాడతామన్నారు.వైసీపీ ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.కార్యక్రమంలో కరెడ్ల గోవింద్, తాటికాయల వీరబాబు,శిరంగు శ్రీను,బోగిరెడ్డి కొండబాబు , గంగాధర్,, యాళ్ల పండు, శంకర్,వీరబాబు, వేణు, కిషోర్, నక్క శ్రీనివాస్.. తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలలో ప్రజలకు అత్యవసర సహాయక చర్యలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం 13వ వార్డు పరిధిలో గల లోతట్టు ప్రాంతం అయిన బైపాస్ కాలనీ కురిసిన కుండపోత వర్షానికి కాలనీ మీదుగా సాగే వరహాలగెడ్డలో వరద నీరు ఒక్కసారిగా ఉప్పొంగి ప్రవహించడంతో కాలనీలో పలు వీధులు, నివాసాలు వరదనీటినికి మునిగిన విసయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి కాలనీలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన వరహాల గెడ్డలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని మున్సిపల్ సిబ్బందిచే తొలగించి వరద ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం జరిగింది. అనంతరం ముంపునకు గురి అయిన నివాసా ప్రాంతాన్ని సందర్శించి ప్రజలను కలుసుకుని వారికి అవసరం అయిన అత్యవసర సహాయక చర్యల్లో భాగంగా ఉదయం అల్పాహారంతో పాటు రెండు పూటలకు అవసరం అయిన భోజన సదుపాయం కల్పించేందుకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడంతో పాటు దగ్గరుండి ఏర్పాట్లు చూడ మని స్థానిక నాయకులకు బాధ్యత అప్పగించడం జరిగినది. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనతో అలెర్ట్ అయిన మున్సిపల్ అధికార యంత్రాంగం అంతా అక్కడికి చేరుకుని ప్రజలకు అవసరం అయినా సహాయక చర్యల్లో పాల్గొని పరిస్థితులను చక్కదిద్దే పనిలో నిమజ్ఞం అవ్వడంతో పాటు గెడ్డలో చెత్తా చెదారంను తొలగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బోను ఆదినారాయణ, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రజలు అందరికిఇచ్చిన హామీలో 95%నెరవేర్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పేర్కొన్నారు.మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలతో పాటు కలిసి గ్రామంలో గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని, వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ ప్రతీ గడప వద్దనుంచి దీవెనలు స్వీకరిస్తున్నారు.బలిజిపేట రూరల్: మిర్తివలస సచివాలయం పరిధిలో శనివారం ఎమ్మెల్యేఅలజంగి జోగారావు సారథ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను చేపట్టడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ మాజీ సర్పంచ్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గుడుపూరు గంగయ్య, ఎంపీటీసీ సభ్యులు గులిపిల్లి శారద, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు గుడుపూరు తిరుపతి, గ్రామ పెద్దలు, ప్రజలు అంతా కలిసి ఎంతో అభిమానంతో ఊరు ప్రారంభంలో పూల మాలలుతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికి ఆంజనేయా స్వామి గుడి వద్ద స్వామివారిని దర్శించుకుని అనంతరం అక్కడి నుంచి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తో కలిసి ర్యాలీగా రామమందిరం వరకు నడుచుకొని వచ్చి ప్రధాన వీది వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగినది.ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి మన సీఎం వైయస్ జగనన్న నాయకత్వంలో మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా వారికి కలిగిన ప్రయోజనాన్ని తెలియచేయడంతో పాటు ప్రతీ గడపలో ఆయా కుటుంబ సభ్యులు పొందుతున్న పథకాల వివరాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన కరపత్రాన్ని స్వయానా ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేసి మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మీరంతా మనస్ఫూర్తిగా మరొకసారి దీవించాలి అని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పి మురళి కృష్ణ, మండల సీనియర్ నాయకులు తప్పిడ ప్రసాద్, గుడివాడ జగన్, అల్లు మహేశ్వరరావు, జీ కృష్ణమూర్తి, మాజీ జెడ్పీటీసీ పాలూరు నారాయణరావు, ఏఎంసి డైరెక్టర్ బి కృష్ణమూర్తి, సర్పంచ్లు రంబ శ్రీనివాసరావు, కురిటి వెంకటరమణ, అలజంగి సుందరరావు, కురిటి మోహనరావు, నగిరి పాపారావు, గోళ్ళు సత్యన్నారాయణ, వై జాను, ఉప సర్పంచ్ పిరిడి శేషగిరి, ఎంపీటీసీ సభ్యులు సంబాన భాస్కరరావు, అలజంగి రాజ్ మోహన్, పిఎసిఎస్ చైర్మన్ జీ పకీరు నాయుడు, స్టేట్ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసరావు, మండల అధికారులు ఎంపిడిఓ భాను మూర్తి, ఏపిఎం ఉమామహేశ్వరరావు, ఏపిఓ కేశవరావు, ఏఓ ఏం శ్రావణ్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు రౌతు రమణ, కిల్లాడ గోపి నాయుడు, బొనంగి తమ్మీనాయుడు, సత్యవరపు వాసు, ఏ పోలినాయుడు, పి.ఎస్ఆర్సి నాయుడు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ వృత్తి దారులకు ముద్రారుణాలు అందజేయండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** నాయీ బ్రాహ్మణ వృత్తి దారులకు ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ముద్రా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. వి.దుర్గారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీపురుపల్లి గౌరీశ్వరరావు, అలుగుల సింహాచలం (సాయి)ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మా వృత్తి లో కార్పొరేట్ శక్తులు ప్రవేశించినందువల్ల వారితో పోటీపడలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని,రోజువారి ఫైనాన్స్ లతో, అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని వారి నుండి బైట పడలేక గతంలో ఆత్మహత్యచేసుకున్న పరిస్తుతులు ఉన్నాయన్నారు, ఈ పరిస్థితినుండి కాపాడే విధంగా ప్రధాన మంత్రి చేతివృత్తుల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా, ముద్రాపథకం ప్రవేశపెట్టారని, ఆ పథకం ద్వారా మాకు బ్యాంకుల ద్వారా రుణాలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో టి. వి. దుర్గారావు, చీపురుపల్లి గౌరీశ్వరరావు, అలుగుల సింహాచలం,సాయి పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ఉన్న పట్టించుకోని పాలకులు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కూనేరు నుంచి మసిమండ లంజ గ్రామం వరకు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని,. గిరిజన ప్రాంతం కావడంతో గిరిజనలు చాలా ఇక్కట్లు పడుతున్నారుఅని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన ప్రాంతంలో రోడ్లను వేయాలని కూనేరు సెంటర్ వద్ద టీడీపీ నాయకులు గిరిజనులతో కలిసి నిరసన తెలిపారు. శత్రుచర్ల పల్లవి రాజుఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజనలంటే వైసీపీకి చిన్న చూపు గిరిజన రోడ్ల పరిస్థితి అద్వానంగా ఉందన్నారు.రోడ్డు మార్గం సరిగ్గా లేక డోలి మోత తప్పడం లేదుఅని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అద్వానంగా తయారవడం వల్ల వైద్య సదుపాయం అందడం లేదని, గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. పాముల పుష్ప శ్రీ వాణి 8 ఏళ్లగా కురుపాం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా, రెండున్నర ఏళ్ల గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ గిరిజనల అభివృద్ధి , సంక్షేమం పట్టిం చుకోలేదని ఆరోపించారు.ఇకనైనా రోడ్లు మరమ్మతులు చేస్తే బాగుంటుంది లేకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేయవలసిన పరిస్థితి ఉందన్నారు ఈ కార్యక్రమం లో కొమరాడ సిపియం అధ్యక్షులు కొల్లి సాంబ ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగష్టు 13 తేదీన జాతీయ లోక్ అదాలత్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** కేసులు పరిష్కారానికి రాజీ మార్గమే ఉత్తమమని రెండవ అదనపు జిల్లా జడ్జి సిహెచ్. రాజ గోపాల రావు తెలిపారు. ఆగష్టు 13 తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం జిల్లా కోర్ట్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆగష్టు 13 తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కక్షిదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని జాతీయ లోక్ అదాలత్ లో వారి యొక్క కేసులు రాజీ చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులు , ఏలక్ట్రికల్, ఎక్సైజ్ , కుటుంబ సంబంధిత కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోవచ్చునన్నారు. చిన్నచిన్న కేసులకు కూడా కోర్టులచుట్టూ తిరిగి డబ్బు, కాలం వృధా చేసుకోవద్దని సూచించారు. కేసులు రాజీ పర్చుటకు పోలీసులు, లాయర్లు , పబ్లిక్ ప్రాసిక్యూటర్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సహకరించాలన్నారు. ముఖ్యంగా చిన్న కారణాలకే తగువుపడి, రాజీపడాలనుకునే భార్య,భర్తలను, కుటుంబాలను ప్రోత్సహించి రాజీ చేయాలని తెలిపారు. పోలీసు స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు వివరాలు సమీక్షించారు. వాటిలో సాధ్యమైనన్ని కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞనారాయణ , అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి. సౌజన్య , బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాసరావు , పోలీసు అధికారులు , న్యాయవాదులు , కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న గంటా వినోద్‌కు 50వేల రూపాయల చెక్కును ఇచ్చిన డాక్టర్ శ్రీధర్



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణం అగ్రహారం నందు జన సైనికుడు గంటా వినోద్, తన రెండు కిడ్నీల ఫెయిల్యూర్ కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న డాక్టర్ శ్రీధర్ పిల్లా నిన్న కలవడం జరిగింది, తనకు వైద్య ఖర్చులు నిమిత్తం 50,000/- రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు 50,000/- చెక్ ని డాక్టర్ శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతున్న గంటా వినోద్‌కి వారి కుటుంబీకుల సమక్షంలో చెక్కు అందించడం జరిగింది. అదేవిధంగా చెల్లుబోయినా సతీష్ 25 వేల రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం ఇచ్చారు. దీనిలో భాగంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జనసేన అనేది ఒక కుటుంబంలాంటిది అని కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులు. పిఠాపురం నియోజకవర్గం లో ఉన్న నా జనసేన కుటుంబానికి ఏ అవసరం వచ్చినా నేను ముందుండి మీతో కలిసి పని చేస్తానని నా వంతు సహాయాన్ని మీకు అందిస్తానని పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి చైతన్యం పెంపొందించాలని చెప్పారు . ఈకార్యక్రమంలో తోలేటి శిరీష జిల్లా అధికార ప్రతినిధి. వాకపల్లి సూర్య ప్రకాష్ , గంజి గోవిందరాజు , బాలిపల్లి అనిల్ , సి.హెచ్ విజయ్ కుమార్ అల్లం కిషోర్, కొండేపూడి శివ . ఎం సతీష్ .వి. చక్రధర్ రావు, పల్నాటి మధు , ఎం. చిన్న , జీలకర్ర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయి రెడ్డిని కలిసిన కరివేణుమాధవ్



**న్యూఢిల్లీ:** రాజ్యసభ ఫ్లోర్ లీడర్ విజయసాయి రెడ్డిని బీసీ నేత కరివేణుమాధవ్ కలిసారు. ఈ సందర్భంగా ఆగస్టు రెండు మూడు తారీకుల్లో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు బీసీల జన గణన బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులు ప్రమోషన్ రిజర్వేషన్ కోసం డిమాండ్లకు ధర్నా కార్యక్రమానికి గౌరవ వైఎస్ఆర్సిపి ఎంపీలందరినీ ఈ కార్యక్రమానికి రావలసిందిగా కరివేణుమాధవ్ ఆహ్వానించారు. జాతీయస్థాయిలో బీసీల కోసం చట్టసభల రిజర్వేషన్ కోసం ప్రైవేట్ బిల్లు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా వరద బాధితుల పర్యటనలో భవిష్యత్తు చట్టసభల్లో రిజర్వేషన్ సాధించేదాకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో ముందుకు నడుద్దామని సందేశాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు.

# స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణపై శని వారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం జరిగిన అనంతరం మొట్ట మొదటి స్వాతంత్ర్య దినోత్సవంను జిల్లాలో నిర్వహిస్తున్నా మన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించుటకు నిర్ణయించారు. పోలీస్ పెరేడ్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను సూచించారు. సాంస్కృతిక కార్యక్ర మాలను పర్యవేక్షణ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వేడుకల నిర్వహణకు మైదానాన్ని సిద్ధం చేయాలని, హాజరయ్యే విద్యార్థులకు తాగు నీరు ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వేడుకలకు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వివిధ శాఖలు తమ శాఖల ప్రగతిని తెలియజేసే ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. డి.ఆర్.డి.ఏ, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ సంస్థ, శాఖజనీరింగ్ శాఖలు, అగ్ని మాపక శాఖ, దిశ ద్విచక్ర వాహనాలు తదితర శాఖలు ప్రగతిని తెలియజేసే శకటాలను తయారు చేయాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ భావన, అదనపు ఎస్.పి డా. ఓ.దిలీప్ కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కిరణ్ కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారా యణ, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రణాళిక అధికారి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం ఆరోగ్య శిబిరాలు : పద్దరాజు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా అనేక మేలు జరుగుతుందని రోటరి అసిస్టెంట్ గవర్నర్ చోడిశెట్టి పద్దరాజు తెలిపారు. సంజీవి హాస్పిటల్ వార్షికోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పద్దరాజు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్స్ సైతం ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా సామాన్యులకు వారి అనారోగ్య సమస్యలు పరిష్కారం అయ్యేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. హాస్పిటల్ అధినేత డా॥ నెక్కంటి సూర్యప్రసాద్ స్వయంగా రోగులను పరీక్షించడం గొప్ప విషయమని, పేదల పట్ల ఆయనకున్న అభిమానం ప్రేమ చాటుతుందని చెప్పారు.

డా॥ నెక్కంటి సూర్యప్రసాద్ మాట్లాడుతూ పేదలకు అందించే వైద్యంలో భగవంతుడిని చూస్తానని అందుకే వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడమే కాక ఎంత దూరంలో ఉన్నా స్వయంగా వెళ్ళి వైద్య సేవలు అందించడం తన జీవిత లక్ష్యంగా ప్రస్తావించారు. తమ హాస్పిటల్ 35వ వార్షికోత్సవం వేడుకల సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో




చార్మినార్ వర్మ, వడ్డాది ఆదిత్య, హరదత్త కుమార్, మాచారెడ్డి, ధనసాగర్ ప్రసాద్‌తో పాటు పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మహోజ్వలం... విద్యుత్ మహోత్సవం



**విజయనగరం:** ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యుత్తు శాఖ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు వేడుకలు మహోజ్వలంగా జరిగాయి. విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుతూ... భవిష్యత్తుపై బాధ్యతను తెలియజేస్తూ స్ఫూర్తిదాయకంగా సాగాయి. వినియోగదారులను ఆలోచింపజేసేలా... ఆకట్టుకునేలా నిర్వహించిన వివిధ ప్రదర్శనలు విశేషంగా నిలిచాయి. భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే వివిధ రకాల విద్యుత్తు ఉపకరణాలను వివిధ సంస్థలు ప్రదర్శనలో ఉంచాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్తు ఉత్సవాలు.. ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. విజ్ఞానాత్మకంగా సాగాయి.

కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నోడల్ అధికారి పి. ఆనంద్ బాబు తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. విద్యుత్తు వినియోగంలో అందరూ ఆచితూచి వ్యవహరించాలి.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని పేర్కొన్నారు.

**విద్యుత్తు ఉత్పత్తికి.. వినియోగానికి మధ్య అంతరాన్ని తగ్గించాలి : జడ్పీ ఛైర్మన్**

దేశంలోని వివిధ రంగాల ప్రగతిని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఆజాది కా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తోందని.. దానిలో భాగంగానే మనందరం ఈ రోజు విద్యుత్ ఉత్సవాలను జరుపుకుంటున్నామని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గుర్తు చేశారు. 2047 నాటికి దేశంలో సంపూర్ణ విద్యుత్తు సరఫరా అందుబాటులో ఉంచాలంటే విద్యుత్తు ఉత్పత్తికి.. వినియోగానికి మధ్య అంతరం తగ్గించాలని పేర్కొన్నారు. గృహ వినియోగానికి ఏ మేరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామో... పారిశ్రామిక అవసరాలకు కూడా అంతే మోతాదులో సరఫరా చేయగలిగే స్థితికి చేరుకోవాలన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో 100 శాతం విద్యుదీకరణ.. ఉత్పత్తి దిశగా చేరుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునురుత్పాదక విద్యుత్తు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునేందుకు విద్యుత్తు శాఖ అధికారులు, వినియోగదారులు బాధ్యతాయుతమైన కృషి చేయాల్సి ఉందని జడ్పీ ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రజా అవసరాలను తీరుస్తూ.. ఆర్థిక ప్రగతి సాధించే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేస్తూ ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఉద్ఘాటించారు.

**ప్రజలందరూ సౌర విద్యుత్ వినియోగం వైపు మళ్లాలి : జిల్లా కలెక్టర్**

దేశంలో రోజురోజుకీ సహజ వనరుల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో అందరూ బాధ్యతగా విద్యుత్తును వినియోగించాలని, అందరూ సౌర విద్యుత్తు వైపు మళ్లాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాల్లో విద్యుత్తు ఉత్సవాలను నిర్వహించుకున్నామని తెలిపారు. ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యుత్తును చాలా పొదుపుగా వినియోగించాలని సూచించారు. బయో గ్యాస్, సౌర విద్యుత్తు వినియోగానికి ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని హితవు పలికారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతూ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న విద్యుత్తు ఉద్యోగుల శ్రమను, కృషిని మనందరం గుర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

**విద్యుత్తు వినియోగంపై పరిమితి ఉండాలి : విజయనగరం ఎమ్మెల్యే**

బిజిలీ ఉత్సవాల ఉద్దేశాన్ని నెరవేర్చాలంటే విద్యుత్తు వినియోగంపై పరిమితి ఉండాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమని విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. విద్యుత్ అనేది పంచభూతాల్లో ఒక్కటికిగా ఈ రోజు మానవాళి అవసరాలను తీరుస్తోందని గుర్తు చేశారు. కాబట్టి విద్యుత్తును పరిమితింగా వినియోగించాలని, వృథా చేయరాదని సూచించారు. 2047 నాటికి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రస్తుతం మనందరం ఎంతో బాధ్యతగా మెలగాలని హితవు పలికారు. విద్యుత్తు ఉద్యోగుల, సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం నోడల్ అధికారి పి. ఆనంద్ బాబు, విజయనగరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవటం ద్వారా ఉజ్వల భారత్... ఉజ్వల భవిష్యత్తు కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు :** ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు వేడుకల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియం వెలుపల వివిధ విద్యుత్తు ఉపకరణాల తయారీ కంపెనీలు ఉపకరణాలను ప్రదర్శనలో ఉంచాయి. ఎలక్ట్రికల్ వాహనాలు, సోలార్ పంపు సెట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ సైకిళ్లు, వ్యవసాయ మోటార్లు, ఇన్వెర్టర్లు, సోలార్ దీపాలు తదితర పరికరాలను ఆహూతులు ఆశక్తిగా తిలకించారు. స్వాతంత్ర్య సమరయోధులు జీవిత విశేషాలను తెలుపుతూ సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు జడ్పీ ఛైర్మన్, కలెక్టర్, విజయనగరం ఎమ్మెల్యే తదితరులు ప్రదర్శనలను తిలకించారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు :** తెలుగు వైభవాన్ని, సోలార్ విద్యుత్తు ఆవశ్యకతను, విద్యుత్తు వినియోగాన్ని తెలుపుతూ నిర్వహించిన ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. గృహ విద్యుత్తు వినియోగంపై వాసుదేవ రావు బృందం నాటిక ప్రదర్శించగా.. తెలుగు వైభవాన్ని తెలుపుతూ అమృత వర్షిణి డ్యాన్స్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అలాగే కేంద్ర విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ షార్టు ఫిల్ములను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

**విద్యుత్ శాఖ సేవలపై వినియోగదారులు సంతృప్తి:** కార్యక్రమంలో భాగంగా కొంతమంది వినియోగదారులు విద్యుత్తు శాఖ అధికారుల సేవలపై అభిప్రాయాలను వెల్లడించారు. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రతి అధికారీ సానుకూలంగా స్పందిస్తున్నారని సత్వరమే సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. 1912 కాల్ సెంటర్ ద్వారా సంతృప్తి కర సేవలందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గృహ వినియోగానికి, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేస్తున్నారని.. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని జిల్లాకు చెందిన పి. జనార్ధనరావు, జి. శ్రీనివాసరావు, సీహెచ్. శ్రీదేవి, బీవీజే వర్మ, ఎ. శ్రీనివాసు సంతృప్తి వ్యక్తం చేశారు. ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

కార్యక్రమంలో నోడల్ అధికారి పి. ఆనంద్ బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, విద్యుత్తు శాఖ ఎస్.ఈ. నాగేశ్వరరావు, ఈఈలు కృష్ణమూర్తి, ధర్మరాజు, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, అధిక సంఖ్యలో వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# శుభాల మాసం శ్రావణం



శ్రావణం.. వేంకటేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం నుంచే ఈ మాసానికి ఆ పేరు వచ్చిందని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ శ్రావణం మహావిష్ణువుకి, ముక్కంటికి ఎంతో ప్రీతికరమట.

**శివ - శక్తి ఆరాధన ఎందుకంటే..**

పరమేశ్వరుడు పాల సముద్ర మథనం నుంచి ఉద్భవించిన హాలాహలాన్ని ఈ శ్రావణంలోనే స్వీకరించి నీలకంఠుడిగా మారాడని అంటారు. ఈ మాసంలో వచ్చే సోమవారాలలో పరమేశ్వరుడిని పూజించి, అభిషేకిస్తే కోరిన కోర్కెలు నెరవేరతాయనేది భక్తుల నమ్మకం.అందుకే ఉత్తరాదివారు ఈ మాసంలో వచ్చే సోమవారాలలో ఉపవాసం ఉండేందుకు ప్రాధాన్యం ఇస్తారు. ఇక, ఈ నెల్లో వచ్చే మంగళవారాల్లో మంగళగౌరీగా పిలిచే పార్వతీదేవిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి. చాలా ప్రాంతాల్లో కొత్తగా పెళ్లైయిన మహిళలు.... శ్రావణ మంగళవారాల్లో మంగళగౌరి వ్రతాన్ని తమ కుంటుంబ ఆచారాలకు తగినట్లుగా నిర్వహిస్తుంటారు.అదే విధంగా కొన్ని ప్రాంతాల్లో అవివాహితలు కూడా మంచి భాగస్వామిని పొందేందుకు మంగళగౌరీని పూజించే సంప్రదాయం ఉంది. ఈ వ్రత విశిష్టత గురించి కృష్ణుడు ద్రౌపదికి స్వయంగా వివరించాడని పురాణాలు చెబుతున్నాయి.

**మహాలక్ష్మికి భక్తిశ్రద్ధలతో..**

శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్రవారానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. మహిళలు. ఈ మాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని అంటారు. ముఖ్యంగా ఈ నెలలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీదేవివ్రతాన్ని చేసుకుంటారు. పరమేశ్వరుడు పార్వతీదేవికి ఈ వ్రత మహత్యాన్ని వివరిచాడని పురాణగాథలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని ఆచరించేందుకు ప్రత్యేక నియమాలంటూ ఉండవు. నిశ్చలమైన భక్తితో దేవిని పూజించి, కథ చదివితే చాలని, ఎవరైనా ఈ వ్రతాన్ని చేయొచ్చని అంటారు.

**శ్రావణ పౌర్ణమి అంటే..**

ఈ నెల్లో వచ్చే పౌర్ణమికి రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, నరలి పౌర్ణమి అంటూ రకరకాల పేర్లతో పిలుస్తారు. ఈ రోజున అన్నాచెల్లెళ్ల/అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా మహిళలు తమ సోదరుల చేతికి రక్షాబంధనాన్ని(రాఖీని) కట్టే సంప్రదాయం ఉంది. ఒకప్పుడు దేవతలకు రాక్షసులకు యుద్ధం జరిగినప్పుడు రాక్షసుల ధాటికి దేవతలు తట్టుకోలేక బాధపడ్డారట. అప్పుడు దేవేంద్రుడికి విజయం కలగాలని ఇంద్రుడి భార్య శచీదేవి అతడికి రక్ష కట్టిందట. ఆ తరువాత యుద్దానికి వెళ్లిన ఇంద్రుడు రాక్షసులను అంతమొందించాడట. అప్పటినుంచి ఈ రక్షాబంధనం ఓ ఆచారంగా మారిందని....క్రమంగా సోదర-సోదరీమణులు రాఖీ కట్టుకునే సంప్రదాయం వాడుకలోకి వచ్చిందని పురాణగాథ. జంధ్యాన్ని ధరించే ఆచారం ఉన్నవారు శ్రావణ పౌర్ణమినాడు పాతదితొలగించి, కొత్త జంధ్యాన్ని ధరిస్తారు. కాబట్టే ఈ రోజును జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. ఇక, మహారాష్ట్రవాసులు ఈ రోజున సముద్రపు ఒడ్డుకు వెళ్లి పూజలు చేసి నారికేళాలను (కొబ్బరికాయల్ని)కొట్టడం వల్లే ఈ పౌర్ణమికి నరలి పౌర్ణమి అనే పేరు వచ్చింది. చత్తీసగడ్, ఉత్తరప్రదేశ్ వాసులు ఈ రోజును కజరీ పౌర్ణమిగా జరుపుకుంటూ.... పంటలు బాగా పండేలా దీవించమంటూ భగవతీమాతను పూజిస్తారు. కజరీ అంటే గోధుమలు అని అర్థం. హయగ్రీవ జయంతిని కూడా ఈ రోజే జరుపుకోవడం విశేషం.

**కృష్ణుడి జననం ఈ నెల్లోనే..**

కంసుడు - తన సోదరి దేవకికీ పుట్టే ఎనిమిదో సంతానం వల్ల తనకు ప్రాణగండం ఉందని తెలుసుకొని ఆ దంపతులను కారాగారంలో బంధించాడు. దేవకికీ పుట్టిన ఒక్కో సంతానాన్ని సంహరించాడు. చివరకు ఎనిమిదో సంతానంగా జన్మించిన మగశిశువును వసుదేవుడు యశోదా - నందుడి ఇంట్లో భద్రపరిచాడనేది కథ....ఇలా కృష్ణుడు జన్మించిన అష్టమినాడే కృష్ణాష్టమిగా జరుపుకుంటారు కృష్ణభక్తులు.

**ఇతర పర్వదినాలు..**

ఈ మాసంలో వచ్చే శుక్లపక్ష పంచమిని నాగపంచమిగా కొలుస్తారు. ఈ పర్వదినం విశిష్టతను స్వయంగా పరమశివుడే వివరించినట్లుగా స్కంద పురాణం పేర్కొంటోంది. ఈ రోజును గరుడపంచమిగాను పులుస్తారు. రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు, పోలాల అమావాస్య... వంటివి ఈ నెల్లోనే ఉంటాయి. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రోత్సవాల పేరుతో స్వామికి ప్రత్యేక పూజల్ని శ్రావణంలోనే జరిపించడం విశేషం.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

## హాస్టల్‌లో భోజన నాణ్యత పరిశీలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినుల వసతిగృహం మెస్‌లో భోజన నాణ్యతను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మహారాణిపేటలోని మెస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన నాణ్యత, రుచి ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజ నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. హాస్టల్‌కు వచ్చే పదార్థాలు వివరాలు, స్టాక్ రిజిస్టర్, వస్తువుల నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. భోజన నాణ్యత పట్ల విద్యార్థినులు సంతృప్తి వ్యక్తం చేశారు. రెక్టార్ వెంట చీఫ్ వార్డెన్ డాక్టర్ ఏ.పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం భౌతికాయానికి నివాళులు అర్పించిన కోరాడ రాజబాబు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** 2వ వార్డ్ లీగల్ సెల్ అధ్యక్షులు తండ్రి భౌతికకాయానికి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు. శనివారం భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ రెండో వార్డ్ సంగి వలస లో లీగల్ సెల్ అధ్యక్షులు సోడిపల్లి జయశంకర్ సాయి తండ్రి కోదండరాం అకాల మరణం చెందగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు. వీరితోపాటు రెండో వార్డ్ జగన్నాథ గణేష్ రెడ్డి, రిక్క సత్యవతి, పిట్ట సురేష్,, వానపల్లి సత్య మరియు పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన వెంకటలక్ష్మి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకట లక్ష్మి రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన మనబడి నాడు - నేడు లో భాగంగా తోట గరువు మండల ప్రజా పరిషత్ పాఠశాల అభివృద్ధి కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . అభివృద్ధి పనులకు నాడు నేడు ద్వారా 26 లక్షలు మంజూరు చేసారు. మొదటి విడత గా 3 లక్షల రూపాయలు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం, స్కూలు కమిటీ సభ్యులు నాగ ఏ.ఈ సత్యనారాయణ, ప్రసాద్, నాగేశ్వర రావు, జాషువా, దుర్గారావు, సాయి తదితరలు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ వేగవంతం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ వేగంగా ఐ . కొండల రావు పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆదేశించారు . శనివారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, తలిదండ్రులతో బయోమెట్రిక్ వేయించి జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేసి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు . ఇప్పటి వరకు



45 శాతం మాత్రమే విద్యా కానుక కిట్లు పంపిణీ పూర్తి చేసారని చెప్పారు . వచ్చే నెల 10 వతేదీలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు . డిడిఓ ల మ్యాపింగ్ ప్రక్రియపై అవగాహన జిల్లాల విభజనలో డిడి ఓలకు బదిలీలు జరగడం వలన ఉపాధ్యాయులు , సిబ్బంది జీత భత్యాలు డ్రాయింగ్లో జాప్యం జరగకుండా డిడి ఓ మ్యాపింగ్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు . డిడి కార్యాలయంలోని సిబ్బందితో డిడి ఓల మ్యాపింగ్ ప్రక్రియ చేయించారు . ఈ సమావేశంలో కార్యాలయపు సూపరిండెంట్ శ్రీని వాస రెడ్డి , ఎటిడబ్ల్యూ ఓలు , ఎల్.రజని , కాంత్రికుమార్ , మల్లిఖార్జున , 11 మండలాల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలి



ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి డా. వేమలి స్వామినాయుడు అన్నారు. శుక్రవారం విద్యాశాఖాధికారి బాధ్యతలు తీసుకున్న ఆయన శనివారం ఉదయం పాఠశాలల పరిశీలన చేపట్టారు. ఇందులో భాగంగా భోగాపురం మండలంలో మహారాణిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈఓ పరిశీలించారు. ఉదయం 9 గంటలకు పాఠశాలలో జరిగే ప్రార్ధనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల పని తీరుపై ఆయన ఆరా తీసారు. పాఠశాలలో ఉండే రికార్డ్స్ మరియు రిజిస్టర్స్ పరిశీలించారు. ఉపాధ్యాయుల టైం టేబుల్స్, లెసన్ ప్లానింగ్, ప్లానింగ్ డైరీ వంటి రికార్డ్స్ ను పరిశీలిచారు. అలాగే విద్యార్థులకు తగరగతి గదులలో ఉపాధ్యాయులు బోధనలను పరిశీలించారు. అంతకు ముందు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తుందని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులకు జెవికె కిట్లు, జగన్న గోరుముద్ద, అమ్మఒడి వంటి పథకాలతో పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ వేసేందుకు మార్గదర్శకులుగా నిలవాలని డిఈఓ అన్నారు. విద్యార్థులలో వారిలో ఉండే ఆసక్తిని బట్టి వారికి విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పాఠశాల పని వేళల్లో నిర్లక్ష్యం వహించారాదని డిఈఓ తెలిపారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని ఆయన పరిశీలిచారు. ముఖ్యంగా ఇటీవలే జరిగిన బేస్ లైన్ టెస్ట్‌ను ఆధారంగా చేసుకుని పాఠశాలల విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యర్థాల మీద ప్రత్యేక ఫోకస్



యావత్ ప్రపంచానికి దిమ్మ తిరిగిపోయేలా షాకిచ్చింది కరోనా. అప్పటివరకు మాంచి ఊపు మీద దూసుకెళుతున్న ప్రపంచ గమనాన్ని ఒక్కసారిగా సడన్ బ్రేకులు వేసినట్లుగా ఆపేసిన వైనం తెలిసిందే. ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా.. యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన ఏకైక ఉదంతంగా కరోనాను చెప్పాలి.

కంటికి కనిపించని మహమ్మారిని అధిగమించేందుకు ప్రపంచ వ్యాప్తంగా మాస్కులు.. శానిటైజర్లు.. పీపీఈ కిట్లు ఇలా ఎన్నింటినో భారీగా వినియోగించారు. వాడేంతవరకు ఓకే. వాడేసిన తర్వాత ఇవన్నీ ఎక్కడికి వెళ్లాయి? ఎలా ఉన్నాయి? అన్న విషయంలోకి వచ్చినప్పుడు అసలు ముప్పు మరొకటి పొంచి ఉందన్న విషయం అర్థమవుతుంది.

కరోనాకు చెక్ పెట్టేందుకు వీలుగా.. ఆ ముప్పు నుంచి తప్పించుకోవటానికి వీలుగా వాడిన రక్షణ పరికరాలు మొత్తం భారీ వ్యర్థాలుగా మారాయి. వీటిల్లో చాలావరకు సముద్రంలోకి.. నదుల్లోకి.. చెరువుల్లోకి చేరి తీవ్రమైన పర్యవరణ సమస్యలకు కారణం కానున్నట్లు చెబుతున్నారు. ఒక అంచనా ప్రకారం సముద్రంలోకి చేరిన మాస్కులు.. పీపీఈ కిట్ల బరువు 25వేల టన్నుల వరకు ఉన్నట్లుచెబుతున్నారు.

వీటి పుణ్యమా అని.. జల వనరుల్లో ఉండే జీవజాలానికి ప్రమాదకరంగా మారుతున్నట్లుగా గుర్తించారు. 2019 డిసెంబరులో కరోనా మహమ్మారి చైనాలో బయటపడగా.. దాని పుణ్యమా అని ప్రపంచంలోని 193 దేశాలు దగ్గర దగ్గర 2021 ఆగస్టు వరకు కరోనా ఇబ్బందులతో తల్లడిల్లాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 84 లక్షల టన్నుల కరోనా సంబంధిత ప్లాస్టిక్ వ్యర్థాలు వెలువడినట్లుగా లెక్కలు వేస్తున్నారు. వీటిలో దాదాపు 70 వాతం జలవనరుల్లో చేరిపోయినట్లుగా చెబుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల్ని సురక్షితంగా నిర్వీర్యం చేసేందుకు సరైన సదుపాయాలు లేకపోవటమే ప్రధాన సమస్యగా చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు నెల వారీగా వాడేసిన మాస్కులు.. గ్లౌజుల లెక్కనే కళు చెదిరేలా ఉందంటున్నారు.

ఒక అంచనా ప్రకారం నెల వ్యవధిలో ప్రపంచవ్యాప్తంగా 129 బిలియన్ల మాస్కులు.. 65 బిలియన్ల గ్లౌజులు వాడేసినట్లుగా చెబుతున్నారు. ఇవన్నీ సింగిల్ యూజ్ కావటం.. వీటిని వాడిన తర్వాత వ్యర్థాలుగా మారటం.. వాటిని సరైన పద్ధతిలో మేనేజ్ మెంట్ చేయకపోవటంతో కుప్పలు కుప్పలుగా మారాయి.

అన్నింటికి మించి ఒకసారి వాడి పారేసే మాస్కులు.. గ్లౌజులు ప్లాస్టిక్ తోనే తయారు చేయటం తెలిసిందే. ఇప్పటికిప్పుడు ఈ కరోనా వ్యర్థాలతో ప్రమాదం లేనప్పటికీ.. రానున్న కాలంలో మాత్రం దీని విపరిణమాలు ప్రపంచానికి తప్పవని హెచ్చరిస్తున్నారు. అందుకే.. కరోనా వ్యర్థాల మీద ప్రత్యేక ఫోకస్ చేయాల్సిన అవసరం ఉందన్న మాట వినిపిస్తోంది.

## ఉద్యోగులను దగా చేస్తున్న వైసిపి ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ ని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఇప్పుడు సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తు కోసం నిర్దేశించిన సిపిఎస్ ఫండ్ ను 4200 కోట్లను మొత్తాన్ని తాకట్టు పెట్టి 4200 కోట్లు రుణం తీసుకోవడం జగన్ రెడ్డి దగా కోరి విధానాలకి నిదర్శనమని మాజీ శాసన మండల సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం విమర్శలు చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రతినెల పంపవలసిన సిపిఎస్ ఫండ్ ను సకాలంలో పంపకుండా ఉద్యోగులు వడ్డీ కోల్పోయేలా చేసి ఇప్పుడు తాకట్టు పెట్టడం ఏహేమేను చర్యని నాగజగదీష్ అన్నారు. ఇలా చేయడం సిపిఎస్ ఉద్యోగ పదవి విరమణ భవిష్యత్తును సర్వనాశనం చేయడమేనని, ఇదేనా విశ్వసనీయత అంటేనే నాగ జగదీష్ ప్రశ్నించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తూ ఉద్యోగుల్లారా ఆలోచించండి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆయనే ఆలోచించవలసిన సమయం వచ్చిందని నాగ జగదీష్ అన్నారు. సిపిఎస్ ఉద్యోగులు వాటా సొమ్మును సకాలంలో పంపకుండా నెలలు సంవత్సరాలు తరబడి ప్రభుత్వం దగ్గరే పెట్టుకుని పెన్షన్ ఫండ్ లో పడవలసిన వడ్డీని ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తుందని నాగ జగదీష్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ 41 ప్రకారం కేంద్రం న్యూస్ పెన్షన్స్ స్కీమ్ ఎంపీ ఎస్ లో మన వాటాను 10% నుండి 14 శాతానికి పెంచి మూడు సంవత్సరాలగా చెల్లిస్తుందని కేంద్ర మెమో నెంబర్ 57 ద్వారా కొన్ని వేల మందిని ఎంపీ ఎస్ నుండి ఓ పి ఎస్ కి తీసుకొచ్చిందని ఈ మెమోను కర్ణాటక గోవా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని కేంద్ర గజప్ నెంబర్ 178 ద్వారా చనిపోయిన సిపిఎస్ ఉద్యోగులు ఎకౌంట్లో ఉన్న డబ్బులు ఉద్యోగులు వాటాను చనిపోయిన వారి కుటుంబాల అకౌంట్లకు చెల్లిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఎంపీఎస్ లో వస్తున్నఏ ఒక్క మార్పుని కూడాజగన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడం లేదని నాగ జగదీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చిన ల బాటుతో సి పీఎస్ సొమ్మును వాడుకోవడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఇంతకంటే దౌర్భాగం నీచం ఇంకొకటి లేదని నాగ జగదీష్విమర్శించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగా తో ఉద్యోగి చెల్లించవలసిన వాటాను తనకా పెట్టి 4200 కోట్లు రుణం తీసుకోవడం ఉద్యోగుల భవిష్యత్తు సర్వనాశనం చేయడమేనని,సిపిఎస్ ను రద్దుచేసిపాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగస్తులు ధర్నాలు చేస్తుంటే సిపిఎస్ ని రద్దు చేయకుండా కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్లు ఉందని నాగ జగదీష్ అన్నారు. ఉద్యోగుల ఆందోళన సమయంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి అవగాహన లేకపోవడంతో ఎన్నికలకు ముందు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పారని సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి రెండు నాలుకల ధోరణి రుజువు చేశారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. మాది ఉద్యోగస్తుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పిన జగన్ రెడ్డి సంవత్సరాలు తరబడి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగస్తులకు వారికి జిపిఎఫ్ ఏపీ జిఎల్ఐ సరెండర్ లీవ్ కు సంబంధించిన బడ్జెట్ వెంటనే రిలీజ్ చేయాలని ఇచ్చిన డిఏ లను జూలై నెలాఖరులోపు ఇవ్వాలని నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సూరే సతీష్ పార్లమెంట్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఒక కథ కాని నిజం మరియు ఆసక్తికరమైనది

ఒక రోజు ఒక పంచె కట్టుకుని భుజాలమీద శాలువ కప్పుకొని ఉన్న ఒక పెద్ద మనిషి భగవద్గీత పారాయణం చేస్తూ చెన్నై సముద్రపు ఒడ్డున కూర్చుని ఉన్నారు.

అదే సమయంలో ఒక యువకుడు ఆయన దగ్గరగా వచ్చి "ఇంకా మీరు పాత చింతకాయల పచ్చడి లా ఉన్న ఇలాంటి పుస్తకాలు చదువుతున్నారా...! అదీ ఈ నవీన యుగంలో. మనం చంద్రుడు మీదకు వెళ్ళాం. ఇంకా మీలాంటి వారు రామాయణం, మహాభారతం పుస్తకాల దగ్గరే ఆగిపోయారు.

అప్పుడు, ఆ పెద్దమనిషి ఆ యువకుడు ని అడిగారు, " బాబూ.. గీత గురించి నీకు ఏమి తెలుసు "? అని

అప్పుడు, ఆ యువకుడు దానికి సమాధానం చెప్పకుండా ఇంకా చెప్పుకుంటూ పోతున్నాడు, ఏం జరుగుతుంది / ఏం వస్తుంది ఈ భగవద్గీత చదివితే. నేను విక్రమ్ సారాభాయ్ ఇన్స్టిట్యూట్ లో పరిశోధనలు చేస్తున్నాను, నేను ఒక శాస్త్రవేత్త ను.... ఈ భగవద్గీత అంశం ఉపయోగం లేనిది.

ఆ పెద్దమనిషి, ఆ యువకుడి మాటలకు నవ్వుతూండగా.. రెండు పెద్ద కార్లు అక్కడ కు వచ్చి ఆగాయి. ఒక కారు లో నుండి కొంతమంది Black Commandos దిగారు, రెండవ కారు లోంచి ఒక సైనికుడు దిగాడు. ఆ సైనికుడు దిగీ దిగగానే, వినయంగా సెల్యూట్ కొట్టి, కారు వెనుక తలుపు తెరిచి పెట్టుకున్నాడు. ఆ భగవద్గీత పారాయణం చేస్తూన్న పెద్దమనిషి, మెల్లిగా వెళ్ళి కారులో కూర్చున్నారు.

అప్పుడు ఆ యువకుడు విస్మయం చెంది, ఈయన ఎవరో గొప్ప వ్యక్తి లా ఉన్నారు అనుకుని, కారు దగ్గరకు పరుగెత్తి, ఆ పెద్దమనిషి ని "అయ్యా తమరు ఎవరు" అని అడిగాడు.

ఆ పెద్దమనిషి చాలా ముందుగా, "నేను విక్రమ్ సారాభాయ్ ని" అన్నారు.

ఆ కుర్రవాడు కి 440 వోల్టుల విద్యుత్ఘాతం తగిలినట్టయింది.

ఇంతకీ ఆ యువకుడు ఎవరో తెలుసా?... ఆయనే డాక్టర్ అబ్దుల్ కలాం గారు.

ఆ తర్వాత కలాం భగవద్గీత, రామాయణం, మహా భారతం పుస్తకాలు చదివారు. దాని ఫలితంగా ఆయన, ఇటుపైన మాంసాహారం ముట్టకూడదు, అని ఒట్టు వేసుకున్నారు. ఇదంతా కలాం గారు తమ ఆత్మ కథ లో రాసుకున్నారు. అంతే కాకుండా ఆయన మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, భగవద్గీత ఇవన్నీ పురాణాలు కాదు, శాస్త్రాలు. అంతే కాకుండా ఇవి మన దగ్గర పుట్టడం, భారతీయులకు గర్వకారణం, మరియు గొప్ప వారసత్వ సంపద అని రాశారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం మండలం ,కె.దిబ్బడిపాలెంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయ ఎంఎల్సీ టి.కల్పిత శనివారం సందర్శించారు. పాఠశాలలో సిబ్బంది పనితీరు ను పరిశీలించి సంతృప్తి చెందారు.అదేవిధంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలకు అన్నివిధాలా సహాయ,సహకారాన్ని అందిస్తున్న మారీటెక్ యాజమాన్యం గురించి తెలుసుకుని ప్రత్యేకంగా వారిని అభినందించారు. మధ్యాహ్నం భోజనం బాగుంటుందా లేదా అని పిల్లల్ని అడగ్గా,పిల్లలు బాగుంటుందనే సమాధానం విని సంతృప్తి చెందారు. నాడు-నేడు పనుల పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జి శశికాంతి, ఉపాధ్యాయులు సత్యం, సిబ్బంది,యూనియన్ నాయకులు పరదేశి, విద్యార్థులు తల్లిద%శి%డ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో మిర్తివలస గ్రామంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం, మిర్తివలస గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 52వ రోజున ఈరోజు ఉదయం నుంచి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భోజన విరామం అనంతరం రెండవపూట కూడా గ్రామంలో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజలకు చేసిన సంక్షేమాన్ని వివరించి వారి వద్దనుంచి ఆశీర్వాదములు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూడిమడక సముద్ర తీరంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పూడిమడక సముద్ర తీరంలో నిన్న ప్రమాదవశాత్తూ ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందడం పట్ల సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అవసరమైన పూర్తి వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పూడిమడక సముద్రతీరంలో సముద్ర అలల దాటికి గల్లంతు అయిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని, కుటుంబంలో ఒరికి ప్రభుత్వం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం కోరుతుంది. నిత్యం వందలాది మంది పర్యాటకులు ఆ ప్రాంతంకు వస్తుంటారు. కాని ఆ ప్రాంతంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు, అవగాహన లేకపోవడం వలన సముద్రంలోకి దిగడంతో అలల తాకిడికి గురై సముద్రం లోపలకు కొట్టుకుపోయి మరణిస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం వెంటనే ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు మరియు గస్తీ నిర్వహకులను ఏర్పాటు చేసి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

## పారిశ్రామిక క్లస్టర్లకు భూమి కేటాయిస్తాం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఇ.పి.సి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగింది. జిల్లాలో ఎక్కువగా లభ్యంగా ఉండే ఉత్పాదకాలకు సంబంధించి క్లస్టర్ లను ఏర్పాటుకు దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు. పాచిపెంట మండలంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. పార్వతీపురంకు దగ్గరలో కొంత స్థలాన్ని కేటాయింపులు యోచిస్తున్నారు ఆయన చెప్పారు. స్టార్ట్ అప్ కంపెనీలపై దృష్టి సారించాలని, వాటిని ఆకట్టుకుని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాను పారిశ్రామికంగా ప్రగతి పథంలో నడిపేందుకు సమగ్ర కార్యాచరణ ఉండాలని ఆయన అన్నారు. బ్యాంకులు చిన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తులను తిరస్కరించ రాదని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు పి.సీతారాం మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం, చింతపండు వనరులుగా క్లస్టర్లు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని, ఆ మేరకు ప్రతిపాదనలు సమర్పించామని చెప్పారు. ఒక్కో ధాన్యం క్లస్టర్ లో ఆరు వందల మంది, చింత పండు క్లస్టర్ లో రెండు వందల మంది పనిచేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. సింగిల్ డెస్క్ క్రింద 23 దరఖాస్తులు అందాయని, వాటిలో 18 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఇన్ ఛార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.పాపా రావు, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ యతిరాజులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, భూగర్భ జలాల శాఖ అధికారి ఏ. రాజశేఖర రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా ఔషద నియంత్రణ అధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏటా ముంపే కానీ చర్యలు శూన్యం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** :పార్వతీపురం మున్సిపాలిటీలోని బైపాస్ కాలనీ ఏటా ముంపుకు గురవుతున్న శాశ్వత చర్యలు మాత్రం శూన్యమని జనసేన పార్టీ నాయకులు అన్నారు. శనివారం నీటి మునిగిన బైపాస్ కాలనీని జనసేన పార్టీ జిల్లా నాయకులు చెందక అనిల్ కుమార్, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, వంగలపూడి నాని, మానేపల్లి ప్రవీణ్, నెయ్యిగాపుల సురేష్, గంగిరెడ్ల జగదీష్, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం నుండే కాలనీ సమీపంలోని వరహాల గడ్డలో పూడుకలు తొలగించి, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని లేదంటే ఏమాత్రం వర్షం పడిన గెడ్డనీరు కాలనీలోకి వచ్చి కాలనీని ముంపుకు గురి చేస్తుందని సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనసేన పార్టీ తరఫున విన్నవించమన్నారు.

అయినా ఫలితం లేదన్నారు.అలాగే ప్రతి ఏటా కురిసే వర్షాలకు, వర్షాకాలంలో బైపాస్ కాలనీ ముంపుకు గురి కావడం, ఇళ్లల్లోకి నీరు రావడం సహజంగా జరిగే పని అన్నారు. అయినప్పటికీ అటు టిడిపి ఇటు వైసిపి ఏ ప్రభుత్వము శాశ్వత చర్యలు తీసుకోలేదన్నారు. ఆ రెండు పార్టీలకు కేవలం అధికారం తప్ప ప్రజాసంక్షేమము, ప్రజా సమస్యలు పట్టవనడానికి ఇదే ఉదాహరణ అన్నారు. వర్షాలు పడటం కాలనీ మునగడం, చూడటానికి రావడం, పక్కనే ఉన్న భవనంలో వసతి ఏర్పాటు చేయటం, మళ్ళీ మామూలుగా జరిగే విషయం అన్నారు. అలాగే సంబంధిత అధికారుల్లో కూడా ఎటువంటి చిత్తశుద్ధి లేకపోవడంతో బైపాస్ కాలనీ సమస్యగానే కొన్నేళ్లుగా మిగిలిందన్నారు. ఈ సందర్భంగా వారు అక్కడ నివాసితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బైపాస్ కాలనీలో ఉంటున్న నెంబర్ టూ హాస్టల్ కి వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాసతి గృహం ఏ క్షణాన్ని కూలుతుందో తెలియని పరిస్థితుల్లో ఉందని, అలాగే మరుగుదొడ్లు, నివాసానికి అవసరమైన గదులు ఏమాత్రం అనుకూలంగా లేవని అన్నారు. తక్షణమే వసతి గృహాన్ని అక్కడినుండి తరలించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరహాల గెడ్డ కబ్జాలు గురికావడం గెడ్డలో పూడుకలు తీయకపోవడం, తదితర పరిస్థితుల వలన నీరు లోతట్టు ప్రాంతాలకు వచ్చి ముంపుకు గురిచేస్తుంది అన్నారు. అలాగే పట్టణ మెయిన్ రోడ్ లో కాలువలు కన్స్ట్రక్షన్ కూడా సరిగ్గా లేకపోవడంతో ఏమాత్రం వర్షం పడినా మెయిన్ రోడ్డు కూడా చెరువుగా మారుతోందన్నారు. తక్షణమే వీటికి శాశ్వత చర్యలు చేపట్టాలని వారు కోరారు.



## ఎస్ఎస్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చెయ్యాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలంలో జేఎస్ ఫార్మా సిటీ లో ఈనెల 27 గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని ఫార్మసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు వివి శ్రీనివాసరావు శనివారం అనకాపల్లి ఆర్డీవో ఆఫీస్ ఏవో గంగాధరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి శ్రేయ స్ పరిశ్రమలో భద్రత ప్రమాణాలు పాటించకుండా వెల్డింగ్ పనులు నిర్వహించడం వలన పక్కనే వ్యర్థ రసాయనాలట్యాంక్ లో నిప్పు రవ్వ పడి అగ్ని ప్రమాదం జరిగిందని దీంతో కార్మికులు, ఉద్యోగులు పరుగులు తీసారని సమీప గ్రామ తానంప్రజలు ఉలిక్కిపాటికి గురి అయ్యారని తెలిపారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఫైర్ అధికారులతో సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా సిటీలో భద్రత ప్రమాణాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు.

## ప్రశాంతంగా ఈశాన్య రాష్ట్రాలు : పెమఖండు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రస్తుతం ఇంటర్నెట్ లేనిదే ఏమీ లేదు. ఈశాన్యానికి డిజటల్ కనెక్షన్ కోసం ప్రత్యేక కేబుల్ లైన్ వేస్తున్నారు ఈలోగా వెయ్యి టవర్ల ద్వారా నెట్ ఇస్తున్నారు. ఈ కాంట్రాక్ట్ ఎయిర్ టెల్ కు దక్కింది.

1962 చైనా యుద్ధ సమయంలో ఒక తాత్కాలిక ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. ఇపుడు దాన్ని అభివృద్ధి చేశారు. ఇదికాక ఎనిమిది ఎయిర్ స్ట్రిప్స్ ఏర్పాటయ్యాయి. అందులో రెండు హెలికాప్టర్లకోసం వాడుతున్నాము ఉడాన్ పథకం కింద పౌర విమానాలు త్వరలో సర్వీసులు ప్రారంభించనున్నాయి. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ విమాన సదుపాయాలమీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రెండు 17 సీట్ల డోర్నియర్ విమానాలను హాల్ సంస్థ ద్వారా మాకు అందించారు. మా అరుణాచల్లో మూడు సొరంగ మార్గాల నిర్మాణం సాగుతోంది. ఇవి దేశ రక్షణలో కీలకం. రెండు వేల మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం అవుతోంది. ఇప్పటికే ఆరొందల మెగావాట్ల ప్రాజెక్ట్ పూర్తయింది. పదివేల మెగావాట్ల భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుకు కూడా అవకాశం ఉంది. ఈ విద్యుత్ దేశానికి ఎంతో ఉపయోగం! దేశమంతా అభివృద్ధి వేరు. ఈశాన్య అభివృద్ధి వేరు. ఇపుడు అంతా ఒకే దేశం ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ - అన్న నినాదంతో ఈశాన్య రాష్ట్రాలను ఇతర దేశంతో మమేకం చేస్తున్నాం. ప్రస్తుతం ఆజాదీగా అమృత మహోత్సవ్ జరుగుతోంది. శతవర్ష స్వాతంత్ర్య దినోత్సవాల నాటికి ఈశాన్యం ఈ దేశప్రగతిలో కీలకం అవుతుంది. గత ప్రభుత్వాల హయాంలో ఈశాన్యంలో వేర్పాటువాద ఉద్యమాలు పెరిగాయి. అవినీతి మయంగా ఉండేది. ఇపుడు ప్రశాంతంగా ఉంది. అవినీతి పరులు నేరుగా జైలుకే. ఈశాన్య ప్రజలు ఇపుడు తాము భారతీయులం అంటున్నారు. జైహింద్ నినాదం చేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలకు రండి. అరుణాచల్ ప్రదేశ్ లో పర్యటించండి. మేమూ వస్తాము. సమైక్యత పెంచుదాం. ఒకరినొకరు తెలుసుకుందాం. నేను విశాఖ అందాలు, అన్నవరం కొండలు చూసి మురిసిపోయాను. అరుణాచల్ అంటే 80 శాతం అడవులు. బయోడైవర్సిటీకి, జీవజాలాన్ని చూడటానికి ఈశాన్య రాష్ట్రాలు అద్భుత అవకాశాలు కల్పిస్తాయి.










VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.